సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 21 నవంబర్ 2023 : పేజీలు 15

## నగరంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ సుడిగాలి పర్యటన...



**కడప బ్యూరో మేజర్:న్యూస్ :** పెద్దదర్గాఉరుసు నేపథ్యంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సమీక్షా సమావేశం నిర్వహించి పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్.పినగరంలోని ప్రఖ్యాత పెద్ద దర్గా ఉరుసు నేపథ్యంలో నగరానికి పెద్ద ఎత్తున భక్తుల రానుండటంతో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్సోమవారంవిస్తృతంగా పర్యటించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా మెరవణి ఊరేగింపు జరిగే ప్రాంతాల్లోని వివిధ కూడళ్లలో మరమ్మతు

మిగతా 2లో

## కులగణనపై విస్తృత ప్రచారం కల్పించాలి

- వీసి ద్వారా మండల స్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు లక్ష్యాన్ని అధిగమించాలి



**కడప బ్యూరో మేజర్:న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన కార్యక్రమం ప్రతి కుటుంబంలో పక్కాగా, పారదర్శకంగా నిర్వహించేలా ప్రజల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులనుఆదేశించారు పేర్కొన్నారు. కలెక్టరేట్లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల సన్నద్ధత, క్యాస్ట్ సర్వే, అడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ, ఏపీ వై నీడ్స్ జగన్, నాడు-నేడు అభివృద్ధి పనులు, పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల పరిశీలన,గ్రాస్ఎన్రోల్మెంట్ రేషియోప్రోగ్రెస్,జగనన్నకు చెబుదాం ఈకేవైసిపెండింగ్పై జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్కలెక్టర్ మౌర్య భర ద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతోకలిసి మండల అధికారులతో జిల్లాకలెక్టర్ వి.విజయ్ రామరాజు వీసి ద్వారా సమీక్ష చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



## నారాయణరెడ్డి పల్లె జగనన్న లేఔట్‌ను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం



- కాలనీలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి
- జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్
- అడిగిన ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇస్తున్నాం
- నాలుగున్నర ఏళ్లలో నియోజకవర్గంలో 6 వేలకుపైగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు
- రాయచోటి పట్టణంలోలో ఓల్టేజ్ సమస్యను అధిగమిస్తున్నాం



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** మున్సిపల్ శాఖ పరిధిలో ఈ కాలనీలో ఏర్పాటు చేసిన 1000 వీధిలైట్లను కూడా నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కాలనీ ఒక మంచి సిటీ లాగా రూపుదిద్దుకుంటుంది. ఇందులో నీటి వసతి,విద్యుత్సౌకర్యం తీసుకువచ్చాం. ఇంకను అవసరమైనమౌలికవసతులుతీసుకురావడానికి కృషి చేస్తున్నాం. ఈ కాలనీకి శాశ్వత నీటి వసతికి గాలివీడు నుంచి నీటి సరఫరాకు ఎమ్మెల్యే చొరవతో

మిగతా 2లో

అన్నమయ్య జిల్లా రయచోటి నియోజక వర్గం సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లె జగనన్న లేఔట్ ను ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు.సోమవారం సంబేపల్లి మండలం నారాయణ రెడ్డి గారి పల్లె జగనన్న కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల సౌలభ్యం మరియు సౌకర్యం కొరకు నియోజకవర్గంలోని ఒక పెద్ద జగనన్న లేఅవుట్ కాలనీలో 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయడం బహుశా రాష్ట్రంలోనే ఇదే ప్రథమం అన్నారు. విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు నిమిత్తం స్థలం కేటాయించిన ఐదు నెలల్లోగా ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై విద్యుత్ శాఖ అధికారులను అభినందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అనుకున్న మేర లక్ష్యాలను సాధించడంలో విద్యుత్ శాఖ బాగా పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కనెక్షన్లు, వినియోగదారుల కనెక్షన్లకు సంబంధించి స్పందనలో ఏవైనా అర్జీలు వచ్చిన వెంటనే విద్యుత్ శాఖ వారు స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారని... ప్రభుత్వ ఆశయాలను సఫలం చేసేలా మరింత బాగా పనిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

### ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో

## సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభ విజయవంతం



**మైదుకూరు మేజర్న్యూస్ :** ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభ బైక్ ర్యాలీలతో విజయవంతం రెండు గంటల నుండి 5 గంటల వరకు సాగిన ఈ సభలో చిన్న పెద్ద ఊరు నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వైఎస్సార్సీపీ జెండాలతో పూల వర్షాలు కురిపిస్తూ బస్సు యాత్రను నంద్యాల రోడ్డు బైపాస్ నుండి మైదుకూరు సెంటర్ వరకు ర్యాలీగా రావడం జరిగింది. మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి, మైదుకూరు నియోజకవర్గం సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్బాషా,ఏపీవ్యవసాయ శాఖ మంత్రి తిరుపాల్ రెడ్డి, నగర మేయర్ కె. సురేష్ బాబు, విడుదల రజిని, ఎమ్మెల్సీ రమేష్, కడప జిల్లా వర్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, ఆధ్వర్యంలో భారీ బహిరంగ స్టేజ్ మీద జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ముఖ్య అతిథులు నాయకులు మాట్లాడుతూ కడప జిల్లా మైదుకూరుదేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ప్రతి సామాజిక వర్గానికి పథకాల ద్వారా ప్రజాసేవ ద్వారా ఏర్పాటు చేసి పదవులను కల్పించి సమన్యాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని సంయుక్తంగా పేర్కొన్నారు.స్థానిక నంద్యాల రోడ్డు బైపాస్ కళ్యాణ మండపం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నంద్యాల బైపాస్ నుండి మైదుకూరు నాలుగు రోడ్లు కూడా

మిగతా 2లో



- రాష్ట్రంలో ప్రతి సామాజికవర్గానికి సమన్యాయం - మళ్లీ జగనే కావాలి
- ప్రజా సమూహం మధ్య సాగిన సామాజిక - సాధికారత బస్సు యాత్ర బైక్ ర్యాలీ బహిరంగ సభ విజయవంతం
- వైఎస్ఆర్సిపి పాటలతో సాంస్కృతి కార్యక్రమాలతో అలరించిన కళాబృందం



## నగరంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ సుడిగాలి పర్యటన..

పనులు జరుగుతున్న నేపథ్యంలో పబ్లిక్ సేఫ్టీకి తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులకు, దర్గా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. మెరవణి ఊరేగింపు జరిగే రూట్ లోని ప్రాంతాలను పరిశీలించారు. పెద్ద దర్గా నుండి మాసాపేట సర్కిల్ వద్ద నున్న చిన్న దర్గా, మాచుపల్లి బస్ స్టాండ్, ఆకుల వీధి, సెవెన్ రోడ్స్, గోకుల్ సర్కిల్, పాత వన్ టౌన్ పి.ఎస్ సర్కిల్, బి.కె.ఎం స్ట్రీట్, మండి బజార్, బళ్ళారి రోడ్ ల ను పరిశీలించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. మెరవణి ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ సేఫ్టీ ని దృష్టిలో పెట్టుకునిఉన్న లోపాలను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గుర్తించి పోలీస్అధికారులకు,దర్గాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. కాలువల నిర్మాణంజరుగుతున్నప్రాంతాల్లోదర్గా సందర్శనకు వచ్చే వారు ప్రమాదాల బారిన పడకుండా విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం పెద్దదర్గాఉరుసుసందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్.పికడపటూటౌన్పోలీస్స్టేషన్లోకడపనగరంలోని పోలీస్ అధికారులతో సమీక్షాసమావేశంనిర్వహించారు.కడపడి.ఎస్.పి ఎస్.ఎం.డి షరీఫ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, పోలీస్ అధికారులు జిల్లా ఎస్.పి వెంట ఉన్నారు.

## ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభ విజయవంతం

లోని శ్రీకృష్ణదేవరాయల కూడలి వద్దకు జనసంద్రంతో భారీ ర్యాలీ చేపట్టడంజరిగింది.సామాజిక సాధికారత బస్సు యాత్ర పై విలేఖరుల సమావేశం నిర్వహించారు. బస్సు యాత్రలో మరియు బైకుల ర్యాలీలతో జనాలు తండోపతండాలుగా అహెూరెత్తారుఈ సందర్భంగా మైదుకూరు పొద్దుటూరు రోడ్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో వైసిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో ప్రతి సామాజికవర్గానికి అనేక పథకాలను ఏర్పాటు చేసి పదవులను కల్పించి సమన్యాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికె ఘనత దక్కుతుందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాల చరిత్రలో రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి సంక్షేమం రాష్ట్రనముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాలనలో సాధ్యమైందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మై నార్టీ ప్రజలకు జరిగిన అభివృద్ధిని తెలిపేం దుకు రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సాధికారిత బస్సుయాత్ర నిర్వహ స్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులు, పేద ప్రజలు వేలాదిగా తరలివచ్చి బస్సుయాత్రను జయప్రదం జయప్రదం చేయడం జరిగింది.సామాజిక న్యాయం జగనన్న తోనే సాధ్యమైందని, దేశచరిత్రలో లేని విధంగా రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభివృద్ధి జరిగిందన్నారు. బీసీల పెటెంట్ గా చెప్పుకునే గత ప్రభుత్వ పాలనలో బీసీలకు ఏమాత్రం లబ్ధిజరగలేదని వారిని కేవలం కులవృత్తులకే పరిమితం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రూ.2.40 లక్షల కోట్లను డిబిటి పద్ధతి ద్వారా ప్రజలఖాతాల్లోకి జమచేస్తే అందులో కోటి 80 లక్షల కోట్ల రూపాయలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల ఖాతాల్లో జమ చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో 25 మంత్రి పదవులకు గాను 17 మంత్రి పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు, ఐదు ఉపముఖ్యమంత్రి పదవులకు నాలుగు ఉపముఖ్యమంత్రి పదవులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు, 8 రాజ్యసభ స్థానాలలో నాలుగు స్థానాలను బీసీ లకు కట్టబెట్టి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారన్నారు. రాజకీయ సాధికారత అంటే విద్యా సాధికారత అన్నారు, ప్రతి పేదవాడు ఉన్నత చదువు చడవాటానికి ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజ్ రియంబర్స్మెంట్, మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని అన్నారు. తండ్రి ఒక్క అడుగు ముందుకేస్తే తనయుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి4అడుగులుముందుకేసిరాజకీయ పదవులను కట్టబెట్టడం జరిగింద న్నారు. ఆయా సామాజికవర్గానికి చెందిన సామాన్య వ్యక్తులను ఉన్నత పదవులు కట్టబెట్టి ఉన్నత స్థాయిలో ఉంచడం జరిగిందన్నారు. బీసీలంటే బ్యాక్వర్డ్ క్యాస్టా కాకుండా బ్యాక్బోన్ క్యాస్ట్ గా నిలిపిన జగన్ మోహన్ రెడ్డి వారి పక్షపాతిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేదల ప్రజలందరూ వేలాదిగా పాల్గొని బస్సు యాత్ర యాత్రను జయప్రదం చేసి మరోమారు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్య మంత్రిగా చేసేందుకు మద్దతు పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.



# కులగణనపై విస్తృత ప్రచారం కల్పించాలి

తహశీల్దార్లందరూ పోలింగ్ స్టేషన్ల వద్ద సదుపాయాలను కల్పించాలన్నారు. డిఆర్వో ఆధ్వర్యంలో నోడల్ ఆఫీసర్ల బడ్జెట్ నిర్వహణ ఉంటుందన్నారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూములను కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని రకాల ఫారమ్స్ వివరాలను పూర్తి చేయాలన్నారు.

**27 నుండి కులగణన...** ఈ కులగణన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు. కులగణన ద్వారా సంకేమ పథకాల లబ్ధికి ఎలాంటి ప్రభావం ఉండదనే విషయాన్ని వాలంటీర్లు, సర్వే సిబ్బంది గ్రామస్థులకు పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. సర్వే డేటా సేకరణలో ప్రభుత్వం డిజైన్ చేసిన ప్రొఫార్మా ప్రకారం.. ఆయా కుటుంబ సభ్యుల విద్యార్హతలు, వృత్తి, కులం, నివాస రకం, ఆర్థిక స్థితి, జీవాల పెంపకం, వాటి వివరాలు మొదలైన అన్ని రకాల వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల వయస్సు ఉన్న కుటుంబ సభ్యులకు ఈకేవైసి అవసరం లేదన్నారు. ప్రతి అంశాన్ని కూడా పారదర్శకంగా నమోదు చేయాలన్నారు.జీవో నెం .17 ప్రకారం కలెక్టరేట్ నుండి క్యాస్ట్ సర్వే కోసం నోడల్ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. మెడికల్ ఎమర్జెన్సీ అయితే తప్ప సర్వే సమయంలో సంబందిత అధికారులకు సెలవులు వర్తించవన్నారు. ఈ క్యాస్ట్ సర్వే అనేది కుటుంబ సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు మాత్రమే చేపట్టడం జరుగుతోందన్నారు. క్యాస్ట్ సర్వే వివరాల సేకరణలో ఒరిజినల్ కుల ధ్రువీకరణ పత్రాలను చూసి మాత్రమే.. కుల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ఆర్డీవో స్థాయిలో ఎంపిడివోలు, తహశీల్దార్లకు, సచివాలయ సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో.. నిర్వహించే ఎన్నికల కమిషన్ ప్రక్రియకు సంబంధించి జిల్లా పరిషత్ సీఈవో, సీపీవోలు ప్రతిరోజూ నివేదికలు అందివ్వాల్సి ఉంటుందన్నారు.

**"అడుదాం ఆంధ్రా" ఏర్పాట్లను వేగవంతం చేయాలి..** డిసెంబర్ 15 నుండి అడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 15 ఏళ్ల వయస్సు పైబడిన వారు ఈ క్రీడల్లో పాల్గొనేలా చూడాలన్నారు. ఈ నెల 27 నుండి చేపట్టే ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ తో పాటు.. అడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అవగాహన పెంచే కరపత్రాలు, బుక్ లెట్లను ఇంటింటా పంచడం జరుగు తుందన్నారు. చేపట్టడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా ఆయా క్రీడల పోటీలను నిర్వహించేందుకు ఎంపిక చేసిన క్రీడా మైదానాలను సంసిద్ధం చేసుకోవాలన్నారు. క్రీడా మెటీరియల్స్ కు కూడా ఆయా కేంద్రాలకు సరైన సమయానికి అందేలా చూడాలన్నారు.జిస్ డబ్ల్యూఎస్, మండల, జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించిన అనంతరం.. అందులో ఎంపికైన వారికి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాట్మింటన్, కోకో, కబడ్డీ.. పోటీలతో పాటు మిగతా క్రీడలను కూడా నిర్వహించుకోవచ్చున్నారు. ఆయా క్రీడల నిర్వహణకు సంబంధించి మైదానాలు, అందులో మౌలిక సదుపాయాలను సంసిద్ధం చేయాలన్నారు. ప్రతి సచివాలయం నుండి కనీసం ఒక స్ట్రాంగ్ టీమ్ ను సిద్ధం చేయాలన్నారు.

**హౌసింగ్, ప్రయారిటీ బిల్డింగ్స్...** పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా.. జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను నిర్దేశిత గడువు లోపు త్వరితగతిన పూర్తీ చేయాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తగా ప్రత్యామ్నాయ చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. ప్రయారిటీ బిల్డింగుల నిర్మాణాలకు సంబంధించి.. పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్ శాఖల పరిధిలో జరుగుతున్న పనులను లక్ష్యం మేరకు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఎం.ఎస్.ఓ.లు, సి.హెచ్.ఓ.లను ఆదేశించారు.

**కలెక్టరేట్లో 5 కంట్రోల్ రూమ్ నెంబర్స్ ఏర్పాటు..** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 8045219130, 8045219131, 8045219132, 8045219133, 8045219134 కంట్రోల్ రూమ్ నెంబర్లను.. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించే అధికారులు ఖచ్చితంగా సేవ్ చేసుకుని.. ఆయా నబర్ల నుండి వచ్చే కాల్స్ కు వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో జరిగే అభివృద్ధి పథకాలకు సంబంధించి.. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరుపై ఏ సమయంలో అయిన.. కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి కాల్స్ రావచ్చుని.. సంబందిత ఎమ్మెస్వోలు, సిహెచ్వోలు వెంటనే స్పందించి వివరాలను తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి శుక్రవారం వారంలో అభివృద్ధి పనుల పురోగతిలో వెనుకంజలో పడ్డ అధికారులకు వారికి.. ఆయా రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ఆర్డీవో కార్యాలయాల్లో ప్రత్యేక కౌన్సిలింగ్ ఉంటుందన్నారు.

**"వీక్షన్ భారత్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి** భారత ప్రభుత్వం ఈ నెల 24వ తేదీ నుండి ప్రారంభించనున్న "వీక్షన్ భారత్" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేక పర్యవేక్షణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వ బృందం కిరణ్ కుమార్, ఐఆర్ఎస్ ను నియమించడం జరిగిందన్నారు. ప్రతి మండలంలో అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి... వివరాల డేటాను సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా.. ఏపీ సర్వీసెస్, ఆధార్ ఎన్రోల్మెంట్స్, సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పెండెన్సీ, నాడు-నేడు పాఠశాలల అభివృద్ధి, పాఠ శాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిశీలన, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ప్రోగ్రెస్, జగనన్నకు చెబుదాం ఈకేవైసి పెండింగ్, విద్య, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఈకేవైసి పెండెన్సీపై.. జిల్లా కలెక్టర్ మండల వారీగా సమీక్షించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో సంతృప్త స్థాయిలో నిర్వహించాలని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులకు వెంటనే.. పరిష్కార మార్గాలను చూపాలన్నారు. స్థానిక బోర్డ్ మీటింగ్ హాలు నుండి కడప, బద్వేలు, పులి వెందుల, జమ్మల మడుగు ఆర్డిఓ లు మధుసూధన్, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, జెడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి, సీపీఓ వెంకటరావు, డ్వామా పిడి యధుభూషణ్ రెడ్డి, డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ నాయక్, హౌసింగ్ పీడి కృష్ణయ్య, పీఆర్ ఎస్.ఈ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఎస్ఏ పివో ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు,ఎంపిడివోలు,సంబంధితశాఖలఅధికారులు హాజరయ్యారు.

# నారాయణరెడ్డి పల్లె జగనన్న లేఔట్ ను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం

మున్సిపల్ కౌన్సిల్లో ప్రతిపాదించడం కూడా జరిగింది. రాయచోటి పట్టణం, జగనన్న కాలనీలలో అన్ని వసతుల ఏర్పాటుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ లేఔటు ను ఒక మంచి మోడల్ కాలనీగా రూపొందించడానికి తన వంతు పూర్తి సహాయ సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాయచోటి రెస్కో లో ఉన్నప్పుడు ఒక లైన్ లాగాలంటే ఎన్నో ఇబ్బందులు ఉండేవి. ఒక ట్రాన్స్ఫార్మర్ తెచ్చుకోవాలంటే ఎద్దుల బండిలో తెచ్చేవారు. ఇప్పుడు దాదాపుగా అడిగిన ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ పెట్టగలుగుతున్నాం. రాయచోటి నియోజకవర్గంలో మొత్తం 15 వేల కనెక్షన్లు ఉంటే... వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నాలుగున్నర సంవత్సరాలలో 6 వేలకు పైగా కనెక్షన్లు ఇవ్వగలిగామన్నారు. గత ప్రభుత్వంలో కేవలం 1800 ట్రాన్స్ఫార్మర్లు కూడా ఇవ్వలేకపోయారు. అన్ని పెండింగ్ లో ఉంచడం జరిగింది. వాటన్నిటినీ కూడా మన ముఖ్యమంత్రి క్లియర్ చేశారు. గాలివీడు మండలం, సుండుపల్లిలో 132 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని తీసుకువచ్చాం. వీటిని నాలుగైదు రోజుల్లో ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. ఇంతే కాక అనేక చోట్ల కొత్తగా విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మించుకుంటున్నాం. సంబేపల్లి మండలానికి సంబంధించి నాయుడు గారి పల్లె, రైతుకుంటలకు వ్యవసాయానికి కూడా ఉపయోగపడేలా ఈ ఉపకేంద్రం ఏర్పాటు చేయబడింది. రాయచోటి పట్టణంలో లో వోల్టేజి సమస్య ఉంటే దాదాపు 100 కెవి ట్రాన్స్ఫార్మర్లు 71, 315 కెవి ఉపకేంద్రాలు రెండు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా కొత్తగా కలెక్టరేట్ వచ్చినందున మాసాపేటలో ఉన్న సబ్స్టేషన్ ను 8ఎంబి తో అప్ గ్రేడ్ చేయడం జరిగింది. అన్ని రకాలుగా విద్యుత్ మెరుగుపరిచాం. ఒక్క రాయచోటి మున్సిపాలిటీ లోనే లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి వందలాది ట్రాన్స్ఫార్మర్లు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. దీంతోపాటు ఎంపీ మిథున్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో ఇండ్లపై నుంచి వెళుతున్న 33 కెవి లైన్లను రాబోయే రెండు నెలల్లోపు మార్చడం జరుగుతుందన్నారు. అలాగే దెబ్బతిన్న వందల పోల్స్ ను మార్చినట్లు తెలిపారు. అన్ని రకాలుగా రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడానికి కృషి చేస్తున్నాం. రాయచోటిలో సాటిలైట్ టౌన్ గా రూపుదిద్దుకోనున్న జగనన్న కాలనీలో కలెక్టర్ గారి చొరవతో నేడు దాదాపు 1000 వీధిలైట్లు బిగించడం జరిగింది. అవి కూడా నేడు ప్రారంభించుకున్నాం. మున్సిపాలిటీకి సంబంధించి జగనన్న కాలనీలో ఏర్పాటుచేసిన ఈ వెయ్యి వీధిలైట్ల తో పాటు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదంతో 60 సెంట్రల్ లైట్లు కూడా ఏర్పాటు చేశాం. అభివృద్ధిలో ఎంత మేర ఏ రకమైన పురోగతి సాధించామో ప్రజలందరూ గుర్తించాలన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా మంచి చేసే విషయంలో ప్రతి డిపార్ట్మెంటు చొరవ తీసుకొని అన్ని రంగాలలో పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలన్నారు. రింగ్ రోడ్డు నుంచి ఎంఐజి లేఅవుట్ వరకు లైటింగ్ తో పాటు, లేఅవుట్ మొత్తం పోల్స్ నాటడానికి రూ.2.70 కోట్లు అంచనాలు వేయగా... వినియోగదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అంచనాను తగ్గించాలని కలెక్టర్ విద్యుత్ శాఖను కోరారని ఆ మేరకు రూ 70 లక్షలు తగ్గించి రూ.2 కోట్లకు ప్రతిపాదనలు ఇచ్చారన్నారు. ఈ పనిని కూడా రాబోయే ఒకటిన్నర నెలలో పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. విద్యుత్ శాఖలో కొత్తగా ఏడీలు వచ్చారు. వారందరూ పట్టుదలతో బాధ్యతగా పనిచేయాలి. ప్రజలకు ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మనమందరం కలిసి కృషి చేద్దామని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు నివ్వడానికి కృషి చేస్తున్న ఎస్ఈ, ఈఈలు, డిఈలు, ఏఈలు, విద్యుత్ శాఖ ఓఎస్డీకి అభినందనలు తెలుపుతున్నామన్నారు. రాబోయే రోజులలో మరొక పది ఉప కేంద్రాలను ఏర్పాటుకు కూడా కృషి చేస్తున్నాం. ముఖ్యంగా పట్టణంలో ఇండోర్ ఉంటే బాగుంటుందని కోరారు. ఇందుకు కలెక్టర్ గారి సూచనల మేరకు స్థలాలను కూడా గుర్తించాం. అరవీడు, చీమలచెరువు పల్లెలలో స్థలాలను కూడా స్వాధీనం చేశాం. వీటన్నిటిని త్వరగా పూర్తిచేసేందుకు చొరవ చూపాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, ఎంపీపీ ఏ. నాగలక్ష్మి, జడ్పిటిసి జి. కవిత, ఎంపీటీసీ డి. రాజకుమారి, సర్పంచ్ పి. అలివేలమ్మ, విద్యుత్ శాఖ డిఈ చంద్ర శేఖర్ రెడ్డి, ఓఎస్డి శ్రీనివాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
KADAPA కడప జిల్లా | ANNAMAIAH అన్నమయ్య జిల్లా
మంగళవారం
21 నవంబర్ 2023


# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి**

**సిద్దవటం మేజర్ న్యూస్** : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం సిద్ధవటం మండల కేంద్రంలోని గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు.గ్రంథాలయాల్లో మనకు తెలియని కొత్త విషయాలను నేర్చుకోవచ్చని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వెళ్లడాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో గ్రూప్-1, గ్రూప్-2, ఏపీపీఎస్సీ, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థులకు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకరయ్య, గ్రంథాలయ అధికారి లక్ష్మీ పాల్గొన్నారు.



**విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి**

**పీలేరు మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు విజ్ఞానానికి విద్యకు భాండాగారా లోని అవి పునాదిరాళ్లు వంటివని విద్యను విద్యాలయాలే కాకుండా విద్యపై ఆసక్తి ఉన్నవారు చదువుకోవడానికి దేశవ్యాప్తంగా 60 సంవత్సరాల మునుపు ప్రభుత్వం గ్రంథాలయాలను ఏర్పాటు చేసిందని పీలేరు మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక గ్రంథాలయ కార్యాలయ ఆవరణంలో 56వ గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. మెయిన్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులను గురించి ఎంఈఓ మాట్లాడుతూ విధితోపాటు సమయం ఉన్న వేళ గ్రంథాలయాలకు వెళ్లి అక్కడ ఉన్న అన్ని దినపత్రికలతో పాటు ఏపీపీఎస్సీ, యూపీ ఎస్సీ కి సంబంధించిన పాఠ్యాంశాలు కూడా ఉంటాయని ఆయన తెలిపారు సమాజంలో చదువుకున్న వారికి ఉన్న గౌరవం మరెవరికి సంపన్నులు కూడా లేదు. చదువు పై ఆసక్తి ఉన్నవారు ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని ఆ లక్ష్యం నెరవేరడానికి దృఢ శక్తి కలిగి ఉండాలిని. చదువు తర్వాత ఉద్యోగం సంపాదించుకుంటే దాని ద్వారా మరో వంద మందికి సహాయం చేయవచ్చునని సమాజంలో ఉపాధ్యాయునికి ఉన్న గౌరవం మరెవ్వరికీ ఉండదని ఆర్థిక స్తోమత లేని పేదవిద్యార్థులకుకూడా సహకరించడానికి ప్రభుత్వం గ్రంథాలయం ఏర్పాటు చేసిందని ఈగ్రంథాలయాలలో చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలో ఉద్యోగాలు చేస్తూ ఇటు తల్లిదండ్రులకు గ్రామానికి జిల్లాకు రాష్ట్రానికి పేరు తెస్తున్నారని లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానో పాధ్యాయుడు సురేంద్ర నాథ్ రెడ్డి,ఉపాధ్యాయులు ప్యారుఖ్ఖాన్, భాస్కర్,మురళీధర్రాజు, నరసిం హులు, గ్రంథాలయ అధికారి అమర్నాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.



**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్** : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా లక్కిరెడ్డిపల్లి గ్రంథాలయ శాఖ అధికారి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వారోత్సవాల ముగింపు సభ మరియు బహుమతి ప్రధానోత్సవం స్థానిక నలంద హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని విద్యార్థులందరూ గ్రంథాలయాన్ని వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన అన్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి పుస్తక పఠనం ఎంతో దోహదపడుతుంద న్నారు. గ్రంథాలయాల ఆవశ్యకతను విశిష్టతను వివరించారు. వారోత్సవాల ముగింపులో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల వ్యాసరచనలు పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు మొదటి,రెండవ మరియు మూడవ బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ ఏఎస్ బాలసుబ్రమణ్యంప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో రమణ, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**కడప సిటీ మేజర్న్యూస్** : 56 వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలముగింపు సందర్భంగ సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప నందు శామీర్ బాషా, సెకండరీ గ్రేడ్ టీచర్ మరియు జన విజ్ఞాన వేదిక సభ్యులు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తో చదవడం నాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది, జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప సిబ్బంది, 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

**ఎస్పీ కృష్ణారావు**



**రాయచోటి టౌన్, మేజర్న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం యుద్ధప్రాతిపదికన పరిష్కారం చూపాలని, ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదులు పునరావృతం కాకూడదని జిల్లా ఎస్పీ కృష్ణారావు జిల్లా పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 82 మంది ఫిర్యాదు దారులు తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. ఇందులో ఈ కార్యక్రమంలో కుటుంబం కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రాకారణాలతోఫిర్యాదులుఅందాయి. అనంతరం జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి ద్వారా సమస్యలను అడిగి తెలు సుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. అలాగే స్పందన కార్యక్రమంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందనఫిర్యాదులపట్లఅలసత్వంవహించకూడదని అధికారులను అదేశించారు. వచ్చిన పిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా, ఫిర్యాది దారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రదాన కార్యాలయానికి అందించవలసిందిగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులనుఆదేశించారు.స్పందనకార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల న్నింటిపై చట్ట ప్రకారంవిచారణజరిపి,నిర్దేశించినగడువులోగాఫిర్యాదు దారుల సమస్యలనుత్వరితగతినపరిష్కరించడంజరుగుతుందని ఎస్పీ కృష్ణారావు తెలిపారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలి వెళ్లిన వైకాపా నేతలు



**దువ్వూరు, మేజర్న్యూస్** : సామాజిక సాధికారిక బస్సు యాత్రకు మండలం నుంచి తరలి వెళ్లిన వైకాపా నేతలు. సోమవారము దువ్వూరు మండలం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మైదుకూరులో జరిగిన సామాజిక అధికారిక బస్సు యాత్రకు తరలి వెళ్లారు. మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బస్సు యాత్రకు 23 గ్రామ పంచాయతీల నుంచి కార్యకర్తలతో నాయకులు కలిసి వెళ్లారు.

# చంద్రబాబు నిజాయితీ ముందు తప్పుడు కేసులు నిలబడవు

**- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి**



**మదనపల్లె,మేజర్న్యూస్** : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నిజాయితీ ముందు తప్పుడు కేసులు తుడిచిపెట్టుకు పోతాయనిమదనపల్లిమాజీఎమ్మెల్యే,టిడిపి నాయకులుషాజహాన్బాషాపేర్కొన్నారు.స్కిల్ డెవలప్మెంటులో అవినీతికి పాల్పడ్డాడని వైసిపి తప్పుడు కేసులు బనాయించిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో సోమవారం చంద్రబాబు నాయుడుకు కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో షాజహాన్బాషాఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు బెంగళూరు బస్టాండులో టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకు న్నారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ సత్యమే వ జయతే అనే సూక్తి వందశాతం నిజమని,ఇందుకు చంద్రబాబుకురెగ్యులర్ బెయిల్ మంజూరు కావడమే నిదర్శనమన్నారు.అధికార వైకాపా పాలనలో అరాచకాలు,దౌర్జన్యాలు మితిమీరి పోయాయన్నారు. మరీ ముఖ్యంగా రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టివేశారన్నారు.ఈ నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో 12 లక్షల కోట్లు అప్పులు చేసి,రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర భవిష్యత్తు,రైతులు, మహిళలు, కార్మికుల అభ్యున్నతి కోసం చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు.వైకాపా ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని,వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదేళ్ల విద్యాసాగర్,నవీన్ చౌదరి,షంషీర్,నాగూర్ వలి,బాల మాలి శేఖర్,నాదెళ్ల శివ,సంఘం హరి,గిరీష్ కుమార్,ఖాజా హుస్సేన్,ఇంతియాజ్ ,పూలకుంట్ల హరి,నాగమణి మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందించిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి..**



**వల్లూరు మేజర్ న్యూస్** : ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సూచించారు, సోమవారం మండల పరిధిలోని పైడి కాలువ గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదన్నారు పేద ప్రజల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం పాటుపడిందన్నారు, ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగిం దన్నారు, రాజకీయ పార్టీలకు అతీతంగా జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిం చారని ఆయన గుర్తు చేశారు అర్హులైన లబ్ధిదారు లకు పక్కా గృహాలు రేషన్కార్డులుఅమ్మఒడి చేయూత తదితర సంక్షేమ పథకాలను అందిం చడం జరిగిందని గ్రామాల్లోని పాఠశాలలను నాడు నేడు క్రింద అభివృద్ధి చేయడం జరిగిందన్నారు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో ప్రసాద్, మండల వైసీపీఅబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర వైసీపీజనరల్సెక్రటరీ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, మాజీఎంపీపీశివకుమార్రెడ్డి,పైడి కాలువ సుబ్బారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- బీజేపీ నాయకులు మనోహర గౌడ పిలుపు**

**మదనపల్లె,మేజర్న్యూస్** : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతంటూ బీజేపీ కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ కొల్లే మనోహర గౌడ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక బీటీ కళాశాలలో సిబ్బందితో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాలకు చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో మొక్కలు నాటినట్లుచెప్పారు.అలాగేకళాశాలఅభివృద్ధికితనవంతు సహాయ సహకారాలుఅందిస్తాననిస్పష్టంచేశారు.ఇందులో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.వీటిని పరిరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలంటూ మనోహర గౌడ పిలుపునిచ్చారు. కళాశాలప్రిన్సిపాల్ఆనందరెడ్డి,బీజేపీనాయకులు బర్నేపల్లె రవికుమార్, బాలసుబ్రమణ్యం యాదవ్,కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



హాజరైన ప్రజలు కార్యకర్తలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 9,10వ వార్డు కన్నెలూరు సచివాలయము నందు పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డిఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే " కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి పాల్గొని అనంతరంసంక్షేమ పథకాల బోర్డును సచివాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు మన జగనన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారన్నారు. వార్డు సచివాలయము పరిధిలో నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ క్రింద దాదాపు రూ.43.21 కోట్లను పేదలకు అందించామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమం సాగాలని.. రాష్ట్రానికి మళ్లీ జగనే కావాలని ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు. ఇంటి ంటికీ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు." వై ఏపీ నీడ్స్ జగన్" బుక్ లెట్ లను పంపిణీ చేశారు.మునుపెన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా మన్నలను పొందారన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్పర్సన్ వేల్పుల శివమ్మ వైస్ చైర్మన్ సింగరయ్య కౌన్సిలర్ సలోమి సీనియర్ నాయకులు ఋషికేశవరెడ్డి,కోఅప్షన్‌సభ్యులు గజ్జెల లక్షుమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారెడ్డి, బీసీ నాయకులు దంపెట్ల శ్రీను,11 వ వార్డు కౌన్సిలర్ పొచ్చిరెడ్డి ప్రజాప్రతినిధులు, జేసీఎస్ టౌన్ ఇంచార్జి లు వేణు, యరమల అమర్నాథ్ రెడ్డి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు స్థానిక ప్రజలు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనే ఎందుకు సీఎం కావాలి కార్యక్రమంలో ఎంపీపీ



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మండల పరిధిలోని గూడెంచెర్వు గ్రామ సచివాల యము నందు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆదేశాలమేరకు " ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే " కార్యక్రమాన్ని ఎంపీపీ గుద్దేటి హరిత రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం ఎంపీపీ గుద్దేటి హరిత మాట్లాడుతూ సంక్షేమ పాలనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారన్నారు. గూడెంచెర్వు గ్రామ సచివాలయము పరిధిలో నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ క్రింద దాదాపు రూ.36.87కోట్లను పేదలకు అంది ంచా మన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమం సాగాలని.. రాష్ట్రానికి మళ్లీజగనేకావాలని ఆకాంక్షి స్తున్నారని వెల్లడించారు. ఇంటింటికీ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు." వై ఏపీ నీడ్స్ జగన్" బుక్ లెట్ లను పంపిణీ చేశారు.మునుపెన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాల యాల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల ఇంటి ముంగిటికే సంక్షేమపథకాలునేరుగాఅందిస్తున్న ఏకైక ముఖ్య మంత్రిగా మన్నలను పొందార న్నారు.ఈ కార్యక్ర మంలో ఎంపీపీ గుద్దేటి హరిత గారు,జేసీఎస్ రూరల్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి,సర్పంచ్ నాగేశ్వరి, వైఎస్సార్సీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, వైఎస్సార్సీపీ సీనియర్‌నాయకులు నాగేశ్వరెడ్డి, వెంకట్‌రాముడు, కట్టా శ్రీను, ఆశీర్వాదం, రాజశేఖర్ రెడ్డి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు స్థానిక ప్రజలు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 16 వ వార్డులో బాబు తోనే రాష్ట్ర భవిష్యత్తు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** బాబు తోనే రాష్ట్ర భవిష్యత్తు పదిలమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ 17వ రోజు మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు నందు తెలు గుదేశంపార్టీ సంక్షేమ పథకాల మానిపెస్టోను ఇంటింటాప్రజలకుతెలియజేశారు. ప్రజా సంక్షేమ మేధ్యేయంగాతెలుగుదేశంపార్టీ అధ్య క్షులు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్‌సంక్షేమపథకాలయొక్క ముందస్తు మాని పెస్టోనుప్రజలకువివరించిరాబోయే ఎన్నిక లలో సైకిల్‌గుర్తుకుఓటేసిచంద్రబాబునిముఖ్య మంత్రిని చేయాలని కోరారు. తెదేపా కడపపార్ల మెంట సెక్రెటరీసిద్ధారెడ్డినాగమునిరెడ్డి,స్థానిక నాయకులు మాజీకౌన్సిలర్లు పాములేటి నరసిం హులు,సూర్య నారాయణరెడ్డి,సానెపల్లి రవీంద్ర నాథ్రెడ్డి, చాగంరెడ్డి శ్రీనివా సులరెడ్డి, రమణారెడ్డి, ప్రదీప్, రామాంజి,అమీర్,ఆరిఫ్,ఖాసీం పాల్గొన్నారు.

## సంక్షేమం అమలు కోసం మళ్ళీ జగనే కావాలి : ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్





**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమం అమలు కావాలంటే మళ్ళీ జగనే సీఎం కావాలని ఎంపీపీ సురేష్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకుకావాలి?అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ హాజరై అధ్యక్షత వహించారు.ముందుగా కొత్తరోడ్డు వద్ద వైసీపీ నాయకులతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఎంపీపీ సురేష్ యాదవ్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకు న్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని.రాష్ట్రానికి,ప్రజలకు ఏది అవసరమో దానిని ముందుగానే గుర్తించి అమలు చేస్తున్నజగన్ పట్లప్రజలువిశ్వాసం కలిగి ఉన్నార న్నారు. ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే విధంగా చేశారన్నారు.అన్ని సామాజిక వర్గాలకు అవసరమైన సంక్షేమ పథకాలను అడగకుండానే ఇస్తున్న జగన్‌ను మళ్లీ గెలిపించాలని కోరారు.కావున మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే అందరికి సంక్షేమం అమలు చేయగలమన్నారు. అనంతరం చెన్నూరు పంచాయతీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచి 2023 వరకూ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డ్‌ఛైర్మన్‌జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఉపాధ్య క్షుడు ఆర్ ఎస్ ఆర్ చిన్నా,టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,దిలీప్ రెడ్డి,సర్పంచ్లు తుంగాచంద్రా యాదవ్,సొంట్టంనారాయణరెడ్డి,రజక కమిటీ మెం బెర్ పిచ్చయ్య,వైసీపీ నాయకులు రఘురామి రెడ్డి, ప్రదీప్‌రెడ్డి,శ్రీనివాసరాజు,వారిష్, నిత్యపూజ య్య, చంద్ర,అధికారులుఈఓపిఆర్డీ సురేష్ బాబు, ఏపి యంగంగాధర్,ఎంఈఓ-2 సునీత పంచాయతీ కా ర్యదర్శిరామసుబ్బారెడ్డి,సచివాలయసిబ్బంది, గృ హ సారథులు,వాలంటీర్లువైసీపీకార్యకర్తలు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనన్నే ఎంతో అవసరం



**వేముల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ ముఖ్యమంత్రి గ జగనన్నే రావాలి అని ఆయన అవసరం ఎంతో ఉంది అని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, అన్నారు.వేముల మండలం లోని స్థానిక పెద్ద జుటురు గ్రామ సచివాలయం ప్రాంగణం వద్ద సోమవారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం ను వేముల మండలం ఈ ఓ పి అర్ డీ పద్మావతి అధ్వర్యంలో ఈ కార్యక్రమం ను నిర్వహించారు, ఈ కార్యక్రమం కి వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారా యణ,స్థానిక పెద్ద జుటురు ఎంపీటీసీ వనిపెంట గీతాంజలి,చింతల జుటురు సర్పంచ్ కాకర్ల రామాంజనేయ రెడ్డి,స్థానిక సర్పంచ్ రామ లక్షుమ్మ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం,అలాగే మన వేముల మండలం మరింత అభివద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.పెద్ద జుటురు గ్రామ సచివాలయ పరిధిలో నగదు బదిలీ ద్వారా దాదాపు రూ.40కోట్ల అన్ని రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ముందుగా సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను వారు ఆవిష్కరించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వలంటీర్లు ప్రభుత్వ లబ్ధిని వివరించాలని సూచించారు.అలాగే పెద్ద జుటురు గ్రామం నందు నాలుగు రోడ్ల కూడలి నందు మా నమ్మకం నువ్వే జగన్ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లకు వారికి సంబంధించిన కుటుంబాల వివరాలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,జేసియస్ కన్వీనర్లు చప్పిడి విజయ భాస్కర్ రెడ్డి, వై చలమరెడ్డి,వెంకట రామిరెడ్డి,ప్రసాద్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,నారాయణ స్వామి,రామాంజనేయులు,డీలర్ నారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె గ్రామ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మరియు జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు సీఎం భాష చిన్న రాజశేఖర్ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దేంగా మారుమూల ప్రాంతాల్లో సచివాలయం సంస్థను ఏర్పాటు చేసి ప్రజలకు చేరువగా ప్రభుత్వ పథకాలను అందిస్తూ విద్యా వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో పథకాలను ప్రారంభించారు. సుంకేసుల పల్లె దమ్మనపల్లె గ్రామాలకు దాదాపు 28 కోట్ల 20 లక్షల రూపాయలను నాటి నుండి టీబీటీ స్కీం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగింది తధానంతరము గ్రామ ప్రజలకు ఆరోగ్య కిట్లు అందజేశారు కార్యక్రమంలో సర్పంచులు మాజీ సర్పంచులు గ్రామ ప్రజలు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం



**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శాఖ గ్రంథాలయం కోవరగుంటపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోవరగుంటపల్లె సర్పంచ్ ఫక్రుద్దీన్ ఆతిథ్యం వహించారు. అలాగే హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ప్రధానో పాధ్యాయులు కిరణ్,రామసుబ్బారెడ్డి , టీచర్స్ నాగేంద్ర, శీను , ఇంగ్లీష్ , పిటి సార్ పాఠకులు పాల్గొన్నారు. గ్రంథాలయంలో విజ్ఞానం పెంచే పుస్తకా లు ఎన్నో రకాల కథల పుస్తకాలు, పురాణాలు, సాహిత్యాలు సైన్స్ కు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు మన గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని రామసుబ్బారెడ్డి పిల్లలకు వివరించడమైనది, అలాగే ప్రతి ఆదివారం పిల్లలకు చదవడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం అయినది. కావున గ్రంథాలయాలకు పిల్లలు వచ్చి కథలు చదవడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని జే గంగాదేవి వివరించడమైనది. గ్రంథాలయ వారోత్సవాల కాంపిటీషన్స్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి 55 మంది విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు శాఖ గ్రంథాలయము లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్థానిక సర్పంచ్ బుడిగి శివయ్య, ఉప సర్పంచ్ శివ సాయి హాజరయ్యారు. వ్యాస రచనలు గురించి మాట్లాడుతూ, గెలుపొందిన వారికి బహుమతులను,పట్టణ కన్వీనర్ రమేష్ , ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర , ఎంపీటీసీ రౌఫూఫ్, ఆంజనేయులు టీచర్స్ ప్రసన్న కుమారి, భారతీదేవి మేడం , మందపాటి శంకరయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్య శర్మ మొదలైన వారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల వ్యాసరచనల పోటీలలో భాగంగా మొదటి బహుమతి రెండవ బహుమతి మూడవ బహుమతులు అందజేశారు. 150 మందికి కన్సలేషన్ బహుమతులు కూడా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి శివయ్య , ఉప సర్పంచ్ సాయి , నాగేంద్ర గారు రమేష్ , రౌఫ్ విద్యార్థిని విద్యార్థులకు గాను 60 మందికి గ్రంథాలయానికి సభ్యత రుసుముగా 3000 రూపాయలు చెల్లించారు,అనంతరము శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎం హై స్కూల్ విద్యార్థులు, జెడ్ పి జి హెచ్ గర్ల్ హై స్కూల్ విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.



# శ్రీ వినాయక ఫౌండేషన్ టీంకు అవార్డు

**దువ్వూరు, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీ వినాయక ఫౌండేషన్ సంస్థకు అవార్డు ప్రశంసా పత్రము అందజేశారు. కడప పట్టణంలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా చిన్న సేవకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందులో దువ్వూరులోని శ్రీ వినాయక ఫౌండేషన్ సంస్థకు అవార్డు ప్రశంసా పత్రంఅందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ దీటి గోపాలకృష్ణయ్యకు అవార్డు, ప్రశంసా పత్రం అందజేసి కాలువలతో ఆత్మీయ సమ్మేళనం కమిటీ సభ్యులు ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా గోపాల కృష్ణయ్య మాట్లాడుతూ వినాయక ఫౌండేషన్ ను గుర్తించి అవార్డు అలేసి తనను సన్మానించినందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.


గోపాల కృష్ణయ్యను సన్మానించిన దృశ్యం

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీ

- మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి



**వేముల మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్ లను సోమవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల ఎంపిడిఓ కార్యాలయం నందు వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబ శివ రెడ్డి,వేముల ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి,తహశీల్దార్ వెంకట సుబ్బయ్య లు పంపిణీ చేశారు. వేముల మండలం వ్యాప్తంగా 16 గ్రామ పంచాయతీ ల పరిధిలోని అర్హులైన తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళల కు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ లను అందిస్తున్నాం అని కావున అర్హులు అయిన వారు దరఖాస్తు చేసుకొని ఉచిత గ్యాస్ కనెక్షన్ లు పొందాలని అన్నారు. వేముల మండలం లోని స్థానిక వేముల లో ఉన్నటువంటి శివ శక్తి ఇండియన్ గ్రామీన్ విత్రాక్ అధ్వర్యంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ లను పంపిణీ చేస్తున్నాం అని కావాల్సిన వారు తమ కార్యాలయం నందు ప్రొప్రైటర్ చాగలేటి భాస్కర్ ను సంప్రదించాలని అని అన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ ను తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు అందిస్తాం అని పూర్తి గ అన్ని ఉచితం అని గ్యాస్ సిలిండర్రెగ్యులేటర్పైపు స్టవ్ తో కలిపి అందిస్తాం అన్నారు. గతం లో గ్యాస్ కనెక్షన్ తీసుకోకుండా ఉండాలి అని అన్నారు. గ్యాస్ కనెక్షన్ కోసం కావలసిన డాక్యుమెంట్స్ ఆధార్ కార్డు,తెల్ల రేషన్ కార్డు,రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్,తీసుకొని తమకార్యాలయంవద్ద సంప్రదించాలని కోరారు. మరిన్నివివరాలకుఈనంబర్లను 80088 00576, 9440727042 సంప్రదించాలని అన్నారు.

# సమాజంలో గ్రంథాలయాలు ముఖ్య భూమిక పోషిస్తాయి




**బద్వేల్ మేజర్న్యూస్ :** యోగివేమన విశ్వ విద్యాలయం కౌన్సిలింగ్ నెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు స్థానిక కార్యాలయంలో నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యోగి వేమన విశ్వవిద్యాలయం కౌన్సిలింగ్ నెంబర్ కొండపల్లి సుబ్బారావు మాట్లాడుతూ గ్రంథాలయాలుసమాజంలోభూమిక పోషిస్తున్నాయి సమావేశానికి అధ్యక్షులుగా బీసీ నాయకులు బద్వేల్ గురుమూర్తి నిర్వహించారు ఈ సమావేశంలో విద్యార్థుల ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డిం అధ్యక్షుడు గానుగపెంట హనుమంతరావు 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమా రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు షేక్ మహబూబ్ బాషా శ్రీ కన్యక పరమేశ్వరి జిల్లా పరిషత్హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి రిటైర్డ్ ఉద్యోగస్తులు దామోదర్ రాజు ఆవాస్ కమిటీ అధ్యక్షులు సత్తార్ బీసీ సంఘం స్పోక్ పర్సన్ శ్రీమతి కృష్ణవేణి బద్వేల్ గ్రంథాలయం లైబ్రేరియన్ లక్ష్మీదేవి రిటైర్డ్ ఉద్యోగస్తులు కత్తి బ్రహ్మయ్య విచ్చేసి అనంతరం వారు మాట్లాడుతూ 1995 నుంచి బద్వేల్ పట్టణంలో గ్రంథాలయాన్ని ప్రారంభించామని తెలిపారు గ్రంథాలయం దేవాలయం తో సమానం అని తెలిపారు సమాజంలో జరుగుతున్న ప్రతి ఒక్క విషయాన్ని కూడా గ్రంథాలయంలో తెలుసుకోవచ్చు అని తెలిపారు పిల్లలనుండి పెద్దల వరకు కూడా ప్రతి ఒక్కరికి కూడా ఉపయోగపడే ఇది గంధాలయం అని వివరించారు రేపటి భవిష్యత్తుకు ఉందేమో అని పేర్కొన్నారు ,విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబుకు బెయిల్ రాకతో టిడిపి నాయకులు సంబరాలు

న్యాయం గెలిచింది - టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ


సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు

**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో సోమవారం టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి టిడిపి అధినేత చంద్రబాబుకు బెయిల్ రావడంతో టిడిపి నాయకులు భారీ ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కక్ష సాధింపు రాజకీయాలకు కేరాఫ్ వైకాపా అని మండల తెదేపా కన్వీనర్ అన్నారు. కుట్ర రాజకీయాలు చేసి చంద్రబాబు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కెవి రమణ, కట్టాహరి,రమణమూర్తి,చెన్నకృష్ణ,కేశవులు, సుధాకర్నాయుడు, జహీర్ ,బషీర్, షామీర్, వెంకటస్వామి,గొట శివన్న,రమణ మెడికల్ స్టోర్ ,గౌతమ్, రామాంజులు,బుర్రరమణ,విజయ్కుమార్,గంగాద్రి,నరసింహులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ బి.టెక్‌రవితో అడుగేద్దాం



**తొండూరు మేజర్న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలం బొడివారి పల్లె గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోఇంటింటికితిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి బీటెక్ రవి తనయుడుమారెడ్డి రామ్‌రెడ్డి, తొండూరుమండలటీడీపీఇంచార్జ్‌శివ మోహన్ రెడ్డి,కంచిరెడ్డి, తొండూరు మండలటీడీపీనాయకులునారాలరవికుమార్ రెడ్డి, ఎలమకూరుజగన్‌బొడిరో పల్లె టీడీపీనాయకులుకుళాయిరెడ్డి,శంకర్,టీడీపికార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



# గ్రంథాలయ వారోత్సవాల విజేతలకు బహుమతులు

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్లలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమంలో వ్యాస రచన, వకృత్వ మరియు చిత్ర లేఖనం పోటీలలో గెలిచిన విద్యార్థులకు పోరుమామిళ్ల లోని ఓ. ఎల్. యఫ్ బాలికల పాఠశాలలో సోమవారం గ్రంథాలయ అధికారి ఆఫ్రిది ఆధ్వర్యంలో, జె.వి.వి జిల్లా కార్య వర్గ సభ్యులు ఖాసీం వల్లి, మరియు బహుమతుల దాత అధ్యాపకులైన చెన్నా రెడ్డి అలాగే హెడ్ మిస్ట్రెస్ చిత్తా ఆరోగ్య రాణి చేతుల మీదుగాబహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ పోటీలలో దాదాపు 43 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో స్కూల్ ఇంచార్జి సిస్టర్ విజయ రాణి, తెలుగు ఉపాధ్యాయులు బాబు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ మళ్ళీ సీఎం కావాలి

పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారంపులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న మిస్సమ్మ బంగ్లా సచివాలయం నందు " ఆంధ్రప్రదేశ్‌కుజగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా మున్సిపల్ ఛైర్మెన్ డా.వరప్రసాద్ ,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,జేసి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ ,వైసీపీ నాయకులు గురు ప్రసాద్, బాబయ్య ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి మొత్తం 37 కోట్ల రూపాయల కు సంబంధించిన బోర్డింగ్ ను,పార్టీ జెండాను మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఎగురవేయడం జరిగింది,వార్డ్ కౌన్సిలర్ సలీమా, ఖాదర్ భాష,గాజుల శైలజ , రవి పార్టీ నాయకులు రసూల్,ఏర్వా వెంకట్ సుబ్బయ్య,సిద్దయ్య, సోపాల్ వీర,బ్యాటరీ ప్రసాద్, ఐటీఐసాయి,కొంగణపల్లిరవి ఒబులేష్,వల్లి,షుకుర్,షబ్బీర్, గంగిరెడ్డి, నాయుడు, ఆకుల సుభాష్, సచివాలయం కన్వి నర్లు, జయ చాగలేటి ,గూడూరు జగన్,బాబ్జీ,గృహ సారథులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను పరామర్శించిన జనసేన నాయకులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అన్నమయ్య విపత్తు జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో మరొక ఒకమారు జనసేన పార్టీ ఆధ్వర్యంలోసోమవారం ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది.వరద బాధితులకు భరోసా కలిపించడం కొరకు ఇక్కడికి వచ్చామాని అన్నారు ఈసందర్భంగా మాట్లాడుతూ బాధితుల పట్ల ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు ఆశ్రయం కల్పించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యపు వైఖరిని ఎండగట్టుతూ ఈ పర్యటన సాగింది సర్వస్వం కోల్పోయిన బాధితులకు రెండు సంవత్సరాలు పూర్తవుతుంది. ఈ ప్రభుత్వం నుంచి ఏమాత్రం సహాయం చేయలేని పరిస్థితి తు తూ మంత్రంగా సాయం చేస్తే సరిపోదు..నిరస్రాయులకు ఆశ్ర యాలు కల్పించడంలో ఈ విధమైనటువంటి ప్రభుత్వ నిర్ణయాలు చాలా దారుణంగా ఉన్నాయి కొండలకు గుట్టలకు పరిమితం చేశారు మను షులను మనుషులు సంసారాలు చేసే చోట ఇల్లు ఉంటే బాగుండు గుట్టల మీద ఇండ్లు కట్టుకొని. బాగు పడిన సందర్భాలు లేవు ఈ విషయమై ప్రభుత్వానికి పూర్తిగా వ్యతిరేకంగా అక్కడ నివసిస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 3. ఈ విషయమై జనసేన పార్టీ కార్యక్రమం తలపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ శ్రీ సయ్యద్ ముకరం చాన్ జనసేనా పార్టీ కడప ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అధికార దినేష్. సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ యువ నాయకుడు కడప జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి గొనిగొరి వాసు. యువ నాయకులు గోపాల్ రాజంపేట నగర అధ్యక్షులు పలుకూరు శంకర్ మైనార్టీ నాయకులు లతీఫ్‌బి సి నాయకులు చౌడయ్య. సీనియర్ యువ నాయకులు జెట్టి మస్తాన్. మన ఉమ్మడి ప్రభుత్వం వస్తే ముందస్తుగా అన్నమయ్య డ్యాం బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి భరోసా కల్పిస్తూ వారికి మేము అండగా ఉంటామని చెప్పి మాట ఇవ్వడం జరిగింది. గ్రామస్తులతోపాటు ఎన్ఆర్ఐ జనసైని కులు పాల్గొనడం జరిగింది. వారికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియ జేశారు బడుగు బలహీన వర్గాల కు జనసేన ఎప్పుడు ముందు ఉంటుంది అన్నారు.

# ప్రవీణ్,బీటెక్ రవి అరెస్ట్ వైసీపీ కక్ష రాజకీయాలకు పరాకాష్ట

– కాకమ్మ కథలతో బీటెక్ రవిని అరెస్టు చేసి తెదేపా శ్రేణులను భయభ్రాంతులను చేస్తారా

– బీటెక్ రవి,ప్రవీణ్ అరెస్టును తీవ్రంగా ఖండించిననేట్లపల్లి శివరామ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎరము క్కపల్లి తెదేపా జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెదేపా నేతలతో కలిసి తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ మాట్లాడుతూజనవరి 25 కడప విమానాశ్రయం వద్ద తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబు పర్యటన సందర్భంగా తెదేపా పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్సీ ని అడ్డుకున్నారని నాడు ప్రశ్నిస్తే 9 నెలలు అందుబాటులో లేరనడానికి బీటెక్ రవి ఉగ్రవాదా? నక్సలైటా? నాడు బీటెక్ రవి చేసిన ఆందోళనలో ఏఎస్ఐ కి దెబ్బ తగిలి నట్టు ఏనాడు పోలీసులు చెప్పలేదే? వైఎస్ఆర్ జిల్లాలో వైసీపీ బలం తగ్గడంతోనే తెదేపా ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి గండ్లూరు( ఉక్కు) ప్రవీణ్ కుమార్ రెడ్డి, అరెస్టులు తప్ప వేరే కాదు. కాకమ్మ కథలు, కట్టుకథలు చెప్పి బీటెక్ రవిని రాత్రి అరెస్టు చేసి, బీటెక్ రవి అంగరక్షకుడి, ఫోన్ ను సైతం పోలీసులు తీసుకోవడం, కుటుంబ సభ్యులకు సైతం సమాచారం ఇవ్వకపోవడం, తెదేపా శ్రేణులను భయభ్రాంతులను చేసేందుకే.. ఇలాంటి కేసులతో తెదేపా నేతలను, శ్రేణులను భయభ్రాంతుల చేయాలనుకోవడం భ్రమేఅది ఆడి ఆశే. అలాగే. పోరుమామిళ్ల పోలీస్ లు బీటెక్ రవి పై బెట్టింగ్ కేసు పెట్టు 41- ఏ నోటీసులు ఇవ్వడం వారి వింత ధోరణి కి పరాకాష్ట. వీటన్నిటిని పై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ చెస్తే నిజాలు నిగ్గు తేల్తాయని ప్రభుత్వం పైన శివరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నబికోట శ్రీనివాసులు,తెదేపాజిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యయ్య,బీసీసెల్‌జిల్లాప్రధాన కార్యదర్శి భరత్,22 డివిజన్ ఇంచార్జి శ్రీనివాసులు యాదవ్,రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలలో ఖాసీంవల్లికి ఘన సన్మానం



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలం లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఖాసీం వల్లిని కడప కలెక్టరేట్ లోని సభా భవనంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లింగాల. ఉషారాణి, డి.ఇ.ఓ రాఘవ రెడ్డి, ఎస్.ఎస్.ఏ ప్రాజెక్ట్అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గ్రంథాలయానికి విద్యార్థుల ను రప్పించడం ఎలా? అన్న అంశాన్ని ఛాలెంజ్ గా తీసుకొనివిద్యార్థులనుసెలవు దినాలలో గ్రంథాల యానికి రప్పిస్తూ వారిచే పుస్తకాలు చదివిస్తూ గ్రంథాలయ అభివృద్ధికితన వంతు సహకారం అందిస్తున్నారు.ఆయనకృషిఫలితంగా గ్రంధాల యానికి విద్యార్థులు సెలవు దినాలలో హాజరై పుస్తక పఠనం అలవరచు కుంటు న్నారు. విద్యార్థులకు కథలు చెప్పడం వారికి తెలిసిన కథలు చెప్పించడం, పాటలు,పద్యాలు, దేశ భక్తి గీతాలు, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహు మతులు అందించి ప్రోత్సహిస్తున్నారు. సెలవు దినాలలో సైతం తన సమ యాన్ని గ్రంథాలయం కోసం వెచ్చించి గ్రంథాల య అభివృద్ధికి ఖాసీం వల్లి చేస్తున్న సేవలను గుర్తించిన జిల్లా గ్రంథాలయ సంస్థ ఆయనను శాలువ,మెమెంటో, ప్రశంసా పత్రంతో సత్కరిం చటం పట్ల గ్రంథా లయ పాఠకులు, విద్యార్థులు, లైబ్రేరియన్ ఆఫ్రిది, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు అబ్దుల్లా, వీరాంజులు రెడ్డి, జె.వి.వి నాయకులు గురయ్య, గఫార్, చంద్ర శేఖరాచారి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్** : పులివెందుల పట్టణంలో వారం రోజుల పాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం విజయవంతంగా ముగిశాయి. భారత తొలి ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఈ వారోత్సవాలను ఈనెల 15వ తేదీన ప్రారంభించారు.. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని అహోబిలాపురం, వెంకటప్ప స్కూలు, సత్రం బడి పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను పురస్కరించుకుని చివరి రోజు సోమవారం విజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వారోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి లైబ్రరియన్ కిరణ్ అభినందనలు తెలిపారు.

# కలెక్టర్,ఎమ్మెల్యేలకు వినతిపత్రం సమర్పించిన ఆటో కార్మికులు



**రాయచోటి ,మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణ పరిసర ప్రాంతాలలోని ఆటో కార్మికులు రాయచోటి ప్రాంతంలో ఆటోనగర్ నిర్మాణానికి స్థలం కేటాయి ంచాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్,ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికి సోమ వారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి రాయచోటి పట్టణంలో ఆటోనగర్ నిర్మించాలని పలుమార్లు అధికారులను అభ్యసించినా స్పందన లేదని కలెక్టర్, ఎమ్మెల్యేలకు వారు చెప్పారు. పట్టణంలో చాలామంది ఆటో కార్మికులు ఉన్నారన్నారు. వీరందరూ ఒకే చోట ఉండి షాపులు ఏర్పాటు చేసుకునేందుకు అనుకూలమైన స్థలం కేటాయించాలన్నారు.దీంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు జిల్లా కేంద్రం రాయచోటిలో ఆటోనగర్ నిర్మాణానికి ఏపీఐఐసీ వారికి నివేదిక పంపి ఆటోనగర్ నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆటో కార్మికులందరూ ఒకేచోట ఉండి వ్యాపారాలు చేసుకోవడం ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఉంటుందని ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆటో కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం నర్వకాటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రైల్వే స్టేషన్ అరుంధతి వాడ లో తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా నరహరి ఆధ్వర్యంలో , గంటా చారిటబుల్ ట్రస్ట్ తరపున మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు గ్రామ కమిటీ కార్యదర్శి రవిశంకర్ మైనార్టీ సెల్ కార్యనిర్వ కార్యదర్శి గఫూర్ యువత నాయకులు నాగేంద్ర అలాగే సీనియర్ నాయకులు ప్రసాద్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం నాయకులు , మహిళలు పాల్గొన్నారు



# పద్మావతి నగర్ లో జరుగుచున్న వారపు సంత : ట్రాఫిక్‌తో ఇబ్బందులు



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం నడిబొడ్డులో ఉన్న వారపు సంత పద్మావతి నగర్‌లోనివీధులలోజరుగుతున్నందున వీధివాసులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఈ వారపు సంతకుసుమారు100 సంవత్సరాల చరిత్ర ఉన్నది. బ్రిటిష్ కాలంలోనే వారపు సంతకు జాగాను కేటా యించారు జాతీయ రహదారి ప్రక్కలు సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో రాతిబండల మధ్య వారపు సంత1976 ఆర్టీసీ వారు వారపు సంతకు ఆనుకొని ఉన్న రైతుల భూములను కొనుగోలు చేసి బస్టాండు గ్యారేజీ సుమారు 15 ఎకరాలలో ఏర్పాటు చేసుకున్నారు. రాజకీయ నాయకుల స్వార్థం కోసం రహదారి పక్కలో ఉన్న వారపు సంత జాగాను ఆర్టీసీ వారికి బదిలీ చేస్తూ ప్రతిఫలంగా నల్లగుట్టకు ఆనుకుని ఉన్న ఆర్టీసీ జాగాను పంచాయతీ వారికి బదిలా యించారు. 1980 ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభ మైంది. ఈ ఆరు ఎకరాల సంత జాగా ను పాలక వర్గాలు టెలిఫోన్ కార్యాలయం అధికారులకు వసతి భవనం వ్యవ సాయ శాఖ కార్యాలయం సివిల్‌ఆర్సి భవనాలకు వారి వారి అత్తసొత్తు లాగా దానధర్మాలు చేశారు. దీనివల్ల సంతకు వెళ్లే మార్గాలన్నీ ట్రాఫిక్ సమస్యతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.రెండు నెలలకుమునుపు అధికారంలో ఉన్నమాజీ సర్పంచ్ హబీబ్ భాష తన సొంత జాగా భావించి చేపల విక్రయ కేంద్రాలకు, పూల అంగళ్లు ఏర్పాటు చేసుకొను టకు బహుమతిగా ఇచ్చారు. ఈ వారపు సంతలో సుమారు 50 వేలమంది క్రయవిక్రయ దారులు వ్యాపారాలు సాగిస్తున్నారు. స్థల భావం కారణంగా పద్మావతి నగర్ వీధులలో, పొట్టి శ్రీరాములు వీధుల్లోనూ వ్యాపారాలు సాగిస్తున్నారు కొన్ని నెలల పాటు ఆర్టీసీ వారి జాగాలో వ్యాపారాలు చేసుకొనుచుండగా వారు అడ్డు తగిలి వారి జాగా నుండి వారిని తొలగించారు. ప్రస్తుతం ఉన్న కొద్ది జాగాను ఇతరులకు దారా దత్తం చేయకుండా కొత్త పాలకవర్గం తీసుకోవాలని క్రయవిక్రయదారులు కోరుతున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి లు తెలిపారు. మండలంలోని జ్యోతి గ్రామపంచాయతీలో జ్యోతి సర్పంచ్ పి. సుబ్బమ్మ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసమే సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి సచివాలయాలను ఏర్పాటు చేసార న్నారు. రాష్ట్రంలో తమ పార్టీలను చూడకుండా తమకు ఓటు వేయని వారికి కూడా మేలు జరగాలనే ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అయన వైఎస్ జగన్మోహన్ రెడ్డినని అన్నారు. 21 కోటి 16 లక్షల 25 వేలు 899 రూపాయలు జ్యోతి గ్రామానికి లబ్దిఅందిందన్నారు. భారత దేశానికి ఆదర్శంగా మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వాలంటరీ వ్యవస్థద్వారా ఇతర రాష్ట్రాల్లో కూడా చర్చించుకునే పరిస్థితిలు ఉన్నయన్నారు. విలేజ్ క్లినిక్, రైతు భరోసాకేంద్రం గ్రామాల్లోని ఏర్పాటు చేశారన్నారు. మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి డాక్టర్లు ఉండేవిధంగాచర్యలుతీసుకోవడం వంటి మార్పులు జరిగాయన్నారు. కాబట్టి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాల న్నారు.చదువుకునే పిల్లలకు మంచి నాణ్యత కలిగిన యూనిఫామ్లు అందించి పిల్లల భవిష్యత్తుకు కృషి చేశారన్నారు. మరోసారి జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ పథకాల డాష్ బోర్డును ఆవిష్కరించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీజెండాను ఆవిష్కరించారు. మండల కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్,వైఎస్ఆర్సిపిమహిళానాయకురాలు ఏకుల రాజేశ్వరి రెడ్డి, వైఎస్ ఆర్సిపి నాయకులు రవి శేఖర్ రెడ్డి, జ్యోతి లక్ష్మి రెడ్డి, మూలపల్లి సర్పంచ్ ప్రతినిధి రాజుగోపాల్ రెడ్డి,వైసీపీనాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



## విద్యార్థులకు మెడల్స్,ధృవపత్రాలు అందజేత

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు ఈనెల 14న మదనపల్లి శాఖ గ్రంథాలయం నందు ప్రారంభమైన 56 జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు సోమ వారం అట్టహాసంగా ముగిశాయి. గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వారోత్సవాల ప్రారంభ వేడుకలకు ఎమ్మెల్యే నవాజ్ బాషా,పుస్తక ప్రదర్శన రోజు ఆర్డిఓ ఎం.ఎస్.మురళి,16వ తేదీ గ్రంథా లయ ఉద్యమ కారుల చరిత్ర రోజున రాష్ట్ర గ్రంథా లయ సంస్థ డిడి శ్రీనివాసులు రెడ్డి,జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ నైనారు మధుబాల,మహిళా సాధికారత రోజున ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ విచ్చేసి తమ అమూల్యమైన సలహాలను అందించారు.ఈ సందర్భంగా ఆర్.వసంతకుమారి మాట్లాడుతూ వారం రోజులు పాటు ప్రతిరోజు ఏదో ఒక అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిం చడంతోపాటు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు, డ్రాయి ంగ్,క్రీడా పోటీలు నిర్వహించామన్నారు.ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్,ధ్రువ పత్రాలను అతిథుల చేతుల మీదుగా అంద జేయడం జరిగిందన్నారు.ఇక పారిశ్రామికవేత్త పి.జయ నారాయణ రెడ్డి రూ.5 వేలు,డీఈ సురేంద్ర రెడ్డి రూ.5 వేలు గ్రంథాలయంలో విద్యార్థుల సభ్యత్వ నమోదుకుగాను విరాళంగా అందజేశారన్నారు. అదేవిధంగా జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల లైబ్రరీయన్ టి.జనార్దన్ రెడ్డి గ్రంథాలయానికి శ్రీవెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుమతిగా అందజేశారని,వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్.మునిరత్నం,టీఎస్‌ఏ కృష్ణమూర్తి, గొల్లపూడి తిరుపతిరావు,జనార్దన్ రెడ్డి,యుగంధర్, శివ,రఘు, సికిందర్, ఆంజనేయ కుమార్,హరి కృష్ణ,మోహన్‌వల్లి,శిరీషా,రమణమ్మ,సరస్వతి తదితరులుపాల్గొన్నారు.56వ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునాగ్రంథాలయఅధికారిణి ఆర్.వసంత కుమారిపేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెంబకూరులో ఉచిత కంటి పరీక్ష శిబిరం

– అధ్యక్షుడు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెంబకూరు నందు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.ఆదివారం జరిగిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడించారు.ఇందులో భాగంగా శిబిరానికి వచ్చిన వారందరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని చెప్పారు.కంటి పరీక్షలు అనంతరం సోమవారం కంటిలో శుక్లం ఉన్న 38 మందిని శస్త్రచికిత్సలు చేయించడం కోసం మదనపల్లె లయన్స్ కంటి ఆసుపత్రికి తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు.అదేవిధంగా 14 మంది సభ్యులకు కంటి అద్దాలు ఇవ్వడానికిగాను 11 సిపారసు చేస్తు కంటి ఆసుపత్రికి రమ్మని కోరడం జరిగిందని చెప్పారు.ఇదే క్రమంలో మరో 9 మందికి డ్రాప్స్ మాత్రలు అంద జేయడం జరిగిందని వెల్లడించారు.ఈ సందర్భంగా అయన స్పందిస్తూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కంటి చూపు మందగించి చాలా మంది ఇబ్బందులు పడు తున్నారని,అలాంటి వారికి లయన్స్ క్లబ్ అండగా ఉండటంతోపాటు ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు అనిల్,సిబ్బంది,లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మిట్ట మల్లేశ్వర స్వామికి వెండి వస్తువుల వితరణ

## దాతలకు ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయానికి దాతల సహాయంతో దాదాపు 7 లక్షల రూపాయల విలువచేసే వెండి వస్తువులను వితరణగా అందజేశారు. ముద్దనూరు మండలం రాజ గురవాయ పల్లెకు చెందిన రాజుల రామసుందర్ రెడ్డి, హారిక దంపతులు శివలింగానికి దాదాపు ఐదు లక్షలు విలువ చేసే వెండి కవచాన్ని వితరణగా అందజేశారు.అలాగేపులివెందులకుచెందినఒనిడాసుబ్బారెడ్డి,వరలక్ష్మి దంప తులు రెండు లక్షలు విలువ చేసే వెండి మకర తోరణాన్ని వితరణగా అంద జేశారు. ముందుగా ఆలయ అర్చకులు శివస్వామి ,రుద్ర స్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెండి వస్తువు లను ఆలయ కార్యనిర్వ హణాధికారి వెంకట రమణ కు అందజేశారు. మాజీ ఆలయ చైర్మన్ యార్వ వెంకటసుబ్బయ్య,ప్రతాపరెడ్డి, ఇంద్రావతి, అమర్నాథ్ రెడ్డి, మోక్ష శ్రీ,బంగారు పని కృష్ణమాచారి,ఆలయ పాలకమండలి సభ్యుడు మాధవాచారిపాల్గొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సాయినాథ్

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలకేంద్రంలో సోమవారం జనసేన తంబళ్లపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదివారం అర్ధరాత్రి విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ లో అగ్ని ప్రమాదం జరిగి దాదాపుగా 40 బోట్లు దగ్నం కావడం చాలా దురదృష్టకరం ఈ ప్రమాదంలో బోట్లు యజమానులకు తక్షణమే బోట్లు మరమ్మత్తూలకు పూర్తిగా కాలిపోయిన బోట్ల స్థానంలో కొత్త బొట్లుకు అయ్యే మొత్తం ఖర్చు ప్రభుత్వం బాధ్యత వహించి తక్షణమే సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఇది కచ్చితంగా ప్రభుత్వ భద్రతా విషయంలో వైఫల్యం చెందిందని అన్నారు. ఈ ప్రమాదాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం భద్రత వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

– మున్సిపల్ కమిషనర్ మనోహర్

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బి. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ మనోహర్ కోరారు. సోమవారం బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని తాకాటంవారిపల్లిలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్వహించారు. తాకాటం వారిపల్లి లో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బోర్డు ను ఆవిష్కరించారు. అలాగే బి. కొత్తకోట పట్టణం బైపాస్ రోడ్ లోని కూడలి వద్ద పార్టీ జెండా ను వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి. కొత్తకోట పట్టణ జెసిఎస్ కన్వీనర్ పసుపులేటి మోహన్ బాబు, వైయస్సార్సీపీ బి. కొత్తకోట పట్టణ అధ్యక్షులు చిన్ని కృష్ణ, సచివాలయ కన్వీనర్లు చాంద్ భాష, అంజమ్మ, హరికృష్ణ, జిల్లా పార్టీప్రచారకార్యదర్శిఅయూబ్‌భాష,వైసిపినాయకులు,కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# సాగునీరు కూడా అందించలేని దుస్థితి

కరువుతో రైతులకు తీరని కష్టాలు – ఎండిపోతున్న పంటలను కాపాడాలి..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** అరకొర వర్షాలతో సాగుచేసిన మినుము బుడ్డశనగ పంటలు తీవ్ర వర్షాభావంతో ఎండిపోతున్నాయని వాటికి సాగునీరు అందించి ఆదుకోవాలని కమలాపురం నియోజకవర్గ రైతు అధ్యక్షులు చాపాటి ప్రభాకర్ రెడ్డి,జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పుత్తాఎల్లారెడ్డి జిల్లా రైతు కార్యదర్శి రమణారెడ్డి, మండల రైతు అధ్యక్షుడు బొగ్గేటి రవీంద్రారెడ్డి లు సోమవారం మైలవరం దక్షిణ కాలువ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతి పత్రం అందించారు. మైలవరం దక్షిణకాల్వ ద్వారా కమలాపురం మండలంలో సుమారు 11000 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందన్నారు మైలవరం దక్షిణకాల్వ నీరు ఇవ్వడం ద్వారా పంటలను కాపాడుకోవాలి అని ఆశించిన రైతులకు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధుల చేతకానితనం వల్ల కనీసం ఆ పంటలను కూడా కాపాడుకోలేని పరిస్థితి. ఎదురైందన్నారు ఈ ప్రభుత్వం వ్యవసాయ సలహాదారులు నియమించడంలో ఉన్న శ్రద్ధ రైతులకు సాగునీరు అందించడంలో లేదన్నారు మైలవరం దక్షిణ కాలువ ద్వారా కమలాపురం చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించి ఎండిపోతున్న పంటలు కాపాడాలన్నారు అలాగే కమలాపురం చెరువుని నీటితో నింపడం ద్వారా ఆయకట్టు కింద ఉన్న 1100 ఎకరాలకు సాగు నీరు అందించడమే కాకుండా రాబోయే వేసవికాలంలో కమలాపురం తీవ్ర నీటి ఎద్దడికి గురి కాకుండా చూడాలన్నారు..




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల గమనించి జగన్ ప్రభుత్వానికి ఓటు వేయాలి..

– ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** అభివృద్ధి సంక్షేమాన్ని చూసి రానున్న కాలంలో వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేయాలని శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు 1వ సచివాలయం లో జరిగింది. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యేరాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని అక్కడికి విచ్చేసిన వార్డులోని ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరముల కాలంలో ప్రజల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, పేదరిక నిర్మూలన, తదితర అంశాలపై దృష్టి సారించివిజయం సాధించా మన్నారు. ఏరాజకీయ పార్టీ అయిన 5 సంవత్స రముల కొకసారి ఓట్ల సమయంలోనే ప్రజలను కలిస్తే వైసీపీమాత్రంరెండున్నర సంవత్సరములు తర్వాత నుండి ప్రజల్లో వుంటూ వారి సమ స్యలనుతెలుసు కొని, పరిష్కారానికి కృషి చేసిందని వివరించారు. రానున్న ఎన్నికలలో వైసీపీ నుండి సంక్షేమం పొందిన కుటుంబాలు తిరిగి ఓట్లేయాలని కోరారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన వైయస్ఆర్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ కాకర్ల నాగ శేషారెడ్డి, అవార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ,బొల్లవరంవెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సుభాష్ సౌరి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, అధ్య క్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు వైఎస్ఆర్సిప నాయకులు వాలంటీర్లు, గృహసా రదులు సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# లింగాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని లింగాల స్థానిక శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జయమ్మ ఆధ్వర్యంలో జయమ్మ ఏర్పాటుచేసిన 56వ గ్రంథాలయ వార్షికోత్సవాలు ముగింపు వేడుకలు నిర్వహించామన్నారు. గ్రంథాలయ అధికారి జయమ్మ మాట్లాడుతూ ప్రపంచంలోని విజ్ఞానమంత ఒక గ్రంథాలయంలోని లభిస్తుందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపయోగించుకుని గొప్ప ప్రయోజకులు అయ్యారని పూర్వం చాలామంది పుస్తకాలు కొనలేక గ్రంథాలయంలోని పుస్తకాలను వినియోగించుకుని మంచి మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని కావున మీరు కూడా చిన్నతనం నుండి గ్రంథాల యంలోనికి వెళ్లి అలవాటు చేసుకోవాలని విద్యార్థులకుఆమె వివరించారు. ఏర్పాటుచేసిన 56వ గ్రంథాలయ వారోత్సవాలముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ , విశిష్ట అతిథిగా విచ్చే సిన ఎగువ లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్ తదితరులు విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత , గ్రంథాలయోధ్యమచరిత్ర తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లాగ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ చిత్రలేఖన పోటీలలో విజేతలైన ప్రాథమిక , ఉన్నత పాఠశాల విద్యార్థులకు లైబ్రేరియన్ జయమ్మ సహకారంతో ఎంఈఓ ,హెడ్మాస్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశామన్నారు. అనంతరం విద్యార్థులకుస్వీట్లు పంపిణీ చేశామన్నారు .ఈ కార్యక్రమంలో లింగాలగ్రంథాలయఅధికారిజయమ్మ,వికలాంగులవిద్యాసహాయకులురఘునాథరెడ్డి, ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ప్రత్యేక ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, సీనియర్ పాఠకుడు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.






సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# రోడ్డుపై అడ్డంగా పబ్లిసిటీ ప్లెక్సీలు

చిన్నపాటి వ్యాపారస్తులకు ఒక న్యాయం ధనికులకు ఒక న్యాయమా?

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో మెయిన్ బజార్లో రోడ్డుపై అడ్డంగా పబ్లిసిటీ ప్లెక్సీలు ఉంచడం వల్ల ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు ఉండడం దేనికి సంకేతం అని, ఒక చిన్నపాటి వ్యాపారస్తులకు ఒక న్యాయం డబ్బులు ఉన్నవారికి ఒక న్యాయం అటూ,ట్రాఫిక్ పోలీసుల తీరు రోడ్డుకు అడ్డంగా తోపుడు బండి ఉంటే తరిమికొట్టే ట్రాఫిక్ పోలీసులు రోడ్డు అడ్డంగా పబ్లిసిటీ ప్లెక్సీ ఉంచితే మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం దేనికి నిదర్శనం అని ప్రజలనుకుంటున్నారు. పులివెందుల మెయిన్ బజార్లోఒక దుకాణ యజమాని రోడ్డుకు అడ్డంగా తన షాపుకు సంబంధించిన పబ్లిసిటీ బోర్డులను రోడ్డుపై పెట్టినా కూడా పోలీసులు చూస్తున్నా ట్లు వివరించడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఒక చిన్న వ్యాపారస్తుడు రోడ్డుకు అడ్డంగా వ్యాపారం ఏదైనా పెడితే వారిని వెంటనే ఎత్తించే పోలీసులుకు ఈ బోర్డు మాత్రం ఎందుకు కనిపించలేదని వ్యాపారులు గుసగుసలాడుకుంటున్నారు. ఆ వ్యాపారస్తుడు ఒక బోర్డుకు బదులు మూడు బోర్డులు రోడ్డుపైకి పెట్టినా కూడా ఎందుకు అతనిపై మక్కువ చూపుతున్నారని వారంటున్నారు. ఇప్పుడే ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటే ఈ విధంగా రోడ్డుపైకి ఇలా బోర్డులు ఏర్పాటు చేస్తే ఇంకా ట్రాఫిక్ ఎంత అంతరాయం కలుగుతుందో ఒకసారి ఈ బోర్డులు చూస్తే అర్థమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ బోర్డులను తొలగింపజేసి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.



# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ధర్నా




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** సోమవారం స్థానిక పోరుమామిళ్ల లోని సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ)కార్యాలయం వద్ద అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పోరుమామిళ్ల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సిడిపిఓ గారికి సమ్మె నోటీసును అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మరియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాదు మాట్లాడుతూ అంగన్వాడి,మినీ అంగన్వాడీ,హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం ,విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని ,కరోన కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి అనేక సేవలు చేశారని,అటువంటి వర్కర్లకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, నెలకు 26,000/- రూ, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 5 లక్షలు వేతనం లో సగం పెన్షన్ ఇవ్వాలని ,మరణించిన వారికి 50 లక్షల బీమా పథకం అమలు చేయాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలను పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని, అంగన్వాడి వర్కర్లను ఎఫ్ఆంఎస్ విధానం నుండి మినహాయించాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్లకు ప్రమోషన్ల నిబంధనలు రూపొందించాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ,పోరుమాళ్ళప్రాజెక్టు అధ్యక్షురాలు వినోద దేవి టేకురుపేట సెక్టార్ లీడర్ దస్తగిరమ్మ, పోరుమామిళ్లసెక్టార్‌లీడర్‌రేణుకమ్మ,జ్యోతిమ్మక వలకుంట్ల సెక్టార్ లీడర్ విజయమ్మ కలసపాడు సెక్టార్ లీడర్ జోత్స్న కాశి నాయన సెక్టార్ లీడర్ రమాదేవిశ్రీదేవి వాణిఫాతిమా రోశమ్మ రవణమ్మ అంగన్వాడీ టీచర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## కడప జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తగు న్యాయం, సహాయం చేయాలి

– ఏవి.రమణ రైతు నాయకులు




**మైదుకూరు మేజర్‌న్యూస్** : ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో పకృతి రైతులకు కరుణ చూపకపోవడంతో వర్షం లేకపోవడంతో 60, 70 శాతం రైతులు పంటల పెట్టలేదు, ఎక్కడన్నా బోర్ల కింద నీరు ఉండి పంటలు పెట్టింటే పైన పకృతి సహకారం లేకపోవడంతో పెట్టిన పంటలు కూడా సరైన కాపు రాక పంటలు దెబ్బతిని పంటలు దున్నేసిన జిల్లా కడప జిల్లా అని రైతు సేవా సమితి వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షులు ఏవి. రమణ అన్నారు. కడప జిల్లా మైదుకూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర రైతు సేవా సమితి ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇతర జిల్లాలను మండలాలను కరువు జిల్లాలుగా మండలాలుగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పక్క జిల్లా అన్నమయ్య జిల్లాను మండలాలను కరువు మండలాలుగా చూపినటు వంటి ముఖ్య మంత్రి సొంత జిల్లా అన్ని అర్హతలు ఉండి అన్ని రకాల పంటలు దెబ్బతిన్న రైతులపై కరుణ చూపక పోవడం చాలా దారుణమని ఇటు వంటి పరిస్థితి ఏ రాజు కాలంలో కానీ ముఖ్యమంత్రి కాలంలో కానీ లేదని ఏ రాజైన తనవారికి తన చైతన మేరకు తన నుండి సహాయం చేసేందుకే ప్రయత్నం చేస్తాడు తప్ప ఈ ముఖ్యమంత్రి మాదిరి అర్హతలు ఉన్న సహాయం చేసేందుకు ప్రయత్నం చేయకపోవడంచాలా విడ్డూరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన అధికారులతో జిల్లాల్లో మరొక సారి విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. నిరసన కార్యక్రమం అనంతరం మైదు కూరు ఎమ్మార్వో అనురాధకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ వినతి పత్రంలో కరువుతోపాటు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులైన రాజోలి, జోల దరాశి ,సంవత్సరాల తరబడి మైదుకూరు ఎమ్మార్వో కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న మైదుకూరు మండల రైతుల పొలాల ఆన్లైన్ కార్యక్రమం, అలాగే పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఎమ్మార్వోని కోరడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి. రమణతోపాటు నియోజకవర్గ నాయకులు సహదేవుడు, రామాం జనేయులు కత్తి నాగిరెడ్డి, గంట వెంకటస్వామి, నాగరాజు, కోటయ్య గారి మురళి, రమేష్ శివపురం మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మిద్దె వెంకటరమణ, నల్లోల్ల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలి

– సమస్యల పరిష్కారానికై సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా

– సిడిపిఓకి సమ్మె నోటీస్ అందించిన యూనియన్ నాయకులు అంగన్వాడీ వర్కర్ల ధర్నాకు మద్దతు తెలిపిన డివైఎఫ్ఐ, ఐద్వా సంఘాలు



**బద్వేల్ మేజర్‌న్యూస్** : బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సిడిపిఓ గారికి సమ్మె నోటీసును అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ అంగన్వాడి,మినీ అంగన్వాడీ,హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం ,విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని ,కరోన కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వంటి అనేక సేవలు చేశారని,అటువంటి వర్కర్లకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కరోనా సోకి వందలాదిమంది స్కీమ్ వర్కర్లు చనిపోయిన కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, నెలకు 26,000/- రూ, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 05 లక్షలు వేతనం లో సగం పెన్షన్ ఇవ్వాలని ,మరణించిన వారికి 50 లక్షల బీమా పథకం అమలు చేయా లని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలను పెంచాలని, ప్రభు త్వమే గ్యాస్ ను సరఫరా చేయాలని, అంగన్వాడి వర్కర్లను ఎఫ్ఆర్ఎస్ విధానం నుండి మినహాయించాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్లకు ప్రమో షన్ల నిబంధనలు రూపొందిం చాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామన్న ముఖ్యమంత్రి మాటను నిలబెట్టుకోవాలని, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బద్వేల్ ప్రాజెక్టు పరిధిలో సాంకేతిక కారణాలవల్ల నిలిచి పోయిన అంగన్వాడీ వర్కర్స్ యొక్క వేతనా లను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న సీమంతపు బిల్లులను చెల్లించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, నూతన పోషన్ ట్రాకర్ యాప్ ను రద్దు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య, విద్య, పోషకాహార సర్వీసుల ప్రైవేటీకరణ విరమించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, సార్వత్రిక ఆరోగ్య హక్కు కోసం చట్టం చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కో-కన్వీనర్ పి.సి కొండయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎం షరీఫ్, పట్టణ నాయకులు సురేంద్ర,బాల గుర్రయ్య, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గౌతమి, పట్టణ అధ్యక్షురాలు అనంతమ్మ, అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె. సుభాషినిప్రధానకార్యదర్శి ఆర్.హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు సత్యవతి, కళావతి, విజయమ్మ, తులసమ్మ, వెంకట నరసమ్మ, వసంతమ్మ, శ్రీలత, లీలావతి, కళావతి, కృష్ణవేణి, ప్రవీణ, ఉమాదేవి, లక్ష్మీ నరసమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా మాదన విజయ కుమార్



**బద్వేలు మేజర్:న్యూస్ :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)కడపజిల్లా అధ్యక్షునిగా మాదన విజయ కుమార్ ఎన్నిక య్యారు.ఆదివారం కడప పట్టణం లోని యుటిఎఫ్ భవన్ లో జరిగిన యుటిఎఫ్ జిల్లా ద్వితీయ కౌన్సిల్ సమావేశంలో విజయ కుమార్ ను జిల్లా అధ్య క్షునిగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఆయన జిల్లా అధ్య క్షులుగా ఎన్నిక కావడం ఇది నాలుగో సారి. విజయ కుమార్ ఉపాధ్యాయునిగా ఉంటూ ఉపాధ్యాయ ఉద్యమా లలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. విద్యార్థి దశ నుండే విద్యార్థి సంఘ నాయకునిగా ఉంటూ విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. ఆయన ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కు కడప జిల్లా చైర్మన్ గా కూడా వ్యవహరిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక వర్గాలు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ విద్యా రంగాన్ని పతనం చేస్తున్నాయని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రాథమిక విద్యను నీర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యా యుల పక్షపాతిగా ఉంటానని హామీ ఇచ్చి, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి,ఇచ్చిన ఏఒక్క హామీని అమలు చేయకపోగా ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాడని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపిఎస్ విధానాన్ని రద్దు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందాడన్నారు.పైగా సిపిఎస్ స్థానంలో గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ పేరుతో గ్యారంటీ లేని పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేశారన్నారు. విద్యారంగంపై వినూత్న ప్రయోగాలు చేస్తూ గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. తనను జిల్లా అధ్యక్షునిగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్ను కున్న యుటిఎఫ్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు

## అన్నమయ్య బాధితుకులకు కోసం నా వంతుగా ఆర్థికసహాయం : గంటా నరహరి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య ప్రాజెక్టు మన చేయి జారీ రెండేళ్లు అవుతున్న సందర్భంగా పులపత్తూరు, హరిజన వాడ, అరుంధతి వాడలోని ప్రజలకు తోడుగా తెలుగుదేశం పార్టీ ఉంటుంది అని హామీఇచ్చివారికినాతరపునకొంతఆర్థిక సహాయం చేయడం జరిగింది. అన్నమయ్య ప్రాజెక్ట్ రెండేళ్ల క్రిందట ఊహించని విధంగా ఆకస్మికంగా కొట్టుకుపోవడం ఇళ్లు, పశువులు, పంటలు ఇలా ఎన్నో కోల్పోయి రోడ్డున పడిన వారికి ఇంతవరకు ఎలాంటి సహాయం వైకాపా ప్రభుత్వం నుండి అందకపోవడం దురదృష్టం. కేవలం ఫోటోలకు పూజలు వీడియోలకు ఇంటర్వ్యూలు ఇవ్వడం కాకుండా ప్రజల కష్టాన్ని పట్టించుకోని ఈ పాలనా పీడావదలాలి..త్వరలోనే టీడీపీ అధికారంలోకి వస్తే కచ్చితంగా ప్రాజెక్టుకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం అని, చంద్రబాబు గారి నాయకత్వాన్ని తోనే ఈజల ప్రాజెక్టులు కలకాలాడుతాయి అని ప్రతి నివాసికి గుర్తు చేస్తూ మీకు తోడుగా. రాజంపేటవాసులకు అండగా ఉంటాను అని తెలియజేశారు.



రైల్వే కోడూరు పట్టణంలోని పలు వీధులలో చెత్త సేకరణకు ఉపసర్పంచ్ తోట శివ సాయి 9 లక్షల రూపాయల ఖర్చుతో టూ, త్రీ వీలర్లు ఆటోలు కొని సర్పంచ్ బుడిగి శివయ్య ద్వారా డెలివరీ తీసుకోవడం జరిగిందని , ఉప సర్పంచ్ తోట శివ సాయి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుడిగి శివయ్యకు, ఈవో ప్రసాద్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఆటోల బాడీని తయారు చేసి గ్రామపంచాయతీలో ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల రౌవూఫ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# శైవ క్షేత్రాలకు కార్తిక శోభ : నేడు కార్తీక తొలి సోమవారం



దువ్వూరులో శివునికి పూజలు చేస్తున్న దృశ్యం

## – శివపార్వతులను దర్శించుకున్న భక్తులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం రావడంతో శైవ క్షేత్రాలకు కార్తీకశోభసంతరించుకోనుంది. ఈ క్రమంలో కార్తీక మొదటి సోమవారం అవడంతో సోమవారం శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఎప్పుడెప్పుడా అని భక్తులు కూడా ఎదురుచూస్తున్న సమయంలో కార్తీక మాసం రానేవచ్చింది. తెలుగునెలల్లో శ్రావణం మాసం తర్వాతకార్తీకమాసం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కారీక మాసం ముగిసే వరకు చాలామంది భక్తులు మాంసాహారాలు ముట్టరు. ప్రతిరోజు సూర్యోదయానికి ముందే చన్నీటి స్నానాలు ఆచరించి శివాలయాలకు వెళ్లి ప్రమిదలు వెలిగించి ప్రదక్షిణలు చేయడం భక్తులకు పరిపాటి. సామాన్య భక్తులకు తోడు అయ్యప్ప, శివమాల దారణచేసిన భక్తులు కూడా ఉండడంతో శివాలయాలు కిక్కిరిస్తాయి. కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు పాటు శివుడికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇక కార్తీక పౌర్ణమి రోజున శివాలయాలు జ్యోతులతో దేదీప్యమానంగా ప్రకాశిస్తాయి. అజ్ఞానం అనే చీకటిని తొలగించి ఆధ్యాత్మిక జ్యోతి ప్రజ్వలన గావించాలని కార్తీక దీపం ముఖ్య ఉద్దేశంగా పురాణాలు చెబుతన్నాయి. ఈ క్రమంలో మండల పరిధిలోని అన్ని శివాలయాలలో భక్తులు శివపార్వతులను దర్శనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన దువ్వూరు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన శ్రీ భీమలింగేశ్వర స్వామి, పొద్దుటూరు రోడ్డులోని గోపులాపురం క్రాస్ రోడ్డు సమీపంలోని వెలసి ఉన్న శివాలయం నందు, నీలాపురం గ్రామ సమీపంలోవెలసి ఉన్న కొంద్రఈశ్వరుడు, పుల్లారెడ్డిపేట చింతకుంట, గడిపాడు,గొల్లపల్లె, ఇడమడక, కానగూడూరు తదితర గ్రామాలలో వెలసి ఉన్న శివాలయాలలో భక్తులు శివపార్వ తులకు పూజలు నిర్వహించారు. కొన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసంలో పౌర్ణమి ప్రత్యేకతను చాటుతుంది. పౌర్ణమి రోజున శివాలయాలలో లక్షదీపారాధన చేస్తారు. పౌర్ణమి రోజున దీపాలు వెలిగించేందుకు మహిళలు పోటీ పడతారు. వేకువజామునకు ముందే శివాలయం వద్ద దీపాలు వెలిగించేందుకు మహిళలు బారులు తీరి ఉంటారు. అదే రోజున శివాలయాలు శోభాయ మానంగా దేదీ ప్య మానంగా ప్రకాశిస్తాయి. అజ్ఞానమనే చీకటి తొలగిపోయి ఆధ్యాత్మిక జ్యోతి ప్రజ్వలన కావా లనికార్తీకదీపం ముఖ్య ఉద్దేశంగా కార్తీకపురాణం చెబుతోంది. దీంతో కార్తీక మాస ఉత్సవాలు పూర్తయినట్లుగా భక్తులు భావిస్తారు. ఏడాది పొడవునా కష్టాలను తొలగించి ఆపదల నుంచి గటెక్కించాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపుకు రాకుండా చూడాలని శివయ్యను భక్తులు వేడుకుంటారు. ఆ దిశగా మంచి జరగాలని ఆశిద్దాం ఆకాంక్షిద్దాం.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నిరసన

## – మధుర వాణి ఆధ్వర్యంలో సిడిపిఓకు వినతి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మదనపల్లె ప్రాజెక్టు కమిటి అంగన్వాడీలు స్థానిక ఐసిడియస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నినాదాలు చేసి నిరసన తెలిపారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీల వేతనాలు పెంపు,గ్రాడ్యుటి పెన్షన్ అమలు ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా డి.ఆర్.మధుర వాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. మార్చి 23న శాసనమండలిలో మంత్రి ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులతో జరిగిన చర్చలలో కూడ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. దీంతో తో వాటి పరిష్కారం కోసం డిశంబరు 8నుండిఅంగన్ వాడీలు నిర్వధిక సమ్మె చేయాలని, సీఐటీయూ,ఏఐటీయూసీ,ఐఎఫ్టీయు అనుబంధ అంగన్ వాడి యూని యన్లు నిర్ణయించాయిని వెల్లడిం చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిని అంగన్వాడీలకు,తెలంగాణా కన్నా అదనంగ వేతనాలు ఇవ్వాలని, సుప్రీం కొర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి ఇవ్వాలని,మిని సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చాలని,మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనం, పదోన్నతులు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలకు పెంచాలని,ఆఖరు వేతనం 50 శాతం పెన్షన్ ఇవాలని కోరారు. పదోన్నతులకు నిబంధనలు రూపొందించాలన్నారు. ఉద్యోగ విరమణ వయిస్సు 62 ఏళ్ళకు పెంచాలని,మెనూ ఛార్జిలను పెంచి గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పెండింగులో వున్న సెంటర్ అద్దెలు 2017 నుండి,టీఏ బిల్లులు,ఇతర బాకాయిలువెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పి.రాజేశ్వరి, జి. గంగా, సుజాత, సుజనా, అనసూయ, విజయ పార్వతమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి – జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్





**అన్నమయ్య బ్యూరో మేజర్ న్యూస్ :** స్పందన ఆర్జీలను నిర్లక్ష్యం చేయకుండా గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో జగనన్నకు చెబుదాం "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. అర్జీల స్వీకరణలో జాయింట్ కలెక్టర్ తో పాటు కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయారాజ్, డిఆర్ డిఏ పిడి సత్యనారాయణ, స్పందన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలుసంతృప్తి చెందేస్థాయిలో నిర్ణీత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించక పోతే మళ్లీ అవే సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణచేయాలన్నారు. ప్రజలసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందన కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని స్థానిక శాఖ గ్రంథాలయం వేములలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోని విజ్ఞానమంత ఒక గ్రంథాలయంలోనే లభిస్తుందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు చాలామంది గ్రంథాలయాలను ఉపయోగించుకుని గొప్ప ప్రయోజకులు అయ్యారని పూర్వం చాలామంది పుస్తకాలు కొనలేక గ్రంథాలయంలోని పుస్తకాలను వినియోగించుకుని మంచి మంచి ఉన్నత స్థానంలో ఉన్నారని కావున మీరు కూడా చిన్నతనం నుండే గ్రంథాలయానికి వెళ్లే అలవాటు చేసుకోవాలనివిద్యార్థులకు సూచించారు అలాగే ఈ వారం రోజులపాటు జరిగిన వివిధ రకాల పోటీలలో విజేతలైన విద్యార్థులు ముగ్గుల పోటీలు ఫస్టు జె ఉష సెకండ్ టీ మౌనిక థర్డ్ శివమ్మవ్యాసరచన పోటీలు ఫస్టు కే కీర్తన సెకండ్ ఎస్ మహమ్మద్ ఆసిఫ్ థర్డ్ పి హర్ష వీణారెడ్డిచిత్రలేఖనం సుమంత్. గంగా కావ్య పి శాయిషా వీరందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బి శ్వేత ,ఎం మనోహరి, గౌరీ ,రాజశేఖర్ , సావిత్రి, శివ శంకరి,పాఠకులు వలి,షామీర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజా రెడ్డి , ఉప సర్పంచ్ తోట శివ సాయి సహకారంలో కోడూరు సి ఐ టి. మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైల్వేకోడూరుటౌన్‌లోఎలాంటి నేరాలు జరగకుండా చూసే ప్రక్రియలో భాగంగా సుమారు ఏడు లక్షలురూపాయల వ్యయం తో కోడూరు టౌన్లోనూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమరాల పనితీరును స్థానిక కోడూరు పోలీస్ స్టేషన్ లోని సిసీ కెమరాల రూము నందు కోడూరు సిఐ టి.మధుసూధన్ రెడ్డి ,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా జారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయిలు పరిశీలించారు. ఈ సిసి కెమరాలఎర్పాటుచేయడంవల్ల కోడూరు టౌన్ లోకి వచ్చి పోవు వాహనాలను ,క్రొత్తవ్యక్తుల కదలికలను పసిగట్టి, నేరాలను అదుపు చేయవచ్చనని,రైల్వే కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టిమధుసూదన్ రెడ్డి తెలిపారు.

# సిబిఐ కేసులో చంద్రబాబుకు బెయిల్ పట్ల పంతగాని హర్షం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** ఏపీ స్కిల్ స్కామ్ కేసులో టిడిపి చీఫ్ చంద్రబాబు నాయుడుకి నిరంతర బెయిల్ పట్ల, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పంతగాని నరసింహా ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో హైకోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల ఆయన నిజాయితీకి నిదర్శనమని పంతగాని పేర్కొన్నారు. తాజాగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతర ప్రజాసేవకు ఉపయోగపడే విధంగా ఆయనకు ధర్మాసనం బైయిలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ఆయన త్వరలో ప్రజాసేవకు అంకితభావంతో బయటకు రానున్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ నాయుడు,కస్తూరి దినేష్ నాయుడు, కూని చంద్రయ్య, బీసీ నాయకులు అమర్, హరి,చిగురుపాటి శంకరయ్య తది తరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదు కార్యక్రమం : ఎస్ఎఫ్ఐ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసమే ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. సోమవారం ఉదయం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవిమాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరి ంచాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో అనేక దఫా లుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రోజుకొక జీఓ తీసుకువస్తు విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎక్కడ అమలు చేయకున్న రాష్ట్రం లో మాత్రం శరవేగంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే జీఓ నెంబర్ 117 తీసుకొని వచ్చి గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రాథమిక పాఠశాలలో 3,4,5 చదివే విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తుందన్నారు. దీని ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యమై గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులు అందరూ విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. జీఓ నెంబర్ 77 తో పీజీ చదివే విద్యార్థులకు పూర్తిస్థాయిలో రీయింబర్స్ మెంట్ ఆపేసి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందన్నారు. పెండింగులో ఉన్న జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఇప్పటికే అనేక విధాలుగా ఆందోళనలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వంఏమాత్రం స్పందించకుండా పోలీసులతో అక్రమ అరెస్ట్ లు చేయించి ఉద్యమాలను అనాచాలనిచూసిందనివారు తెలిపారు. కార్యక్ర మంలో నాయకులు మండల సహాయ కార్యదర్శి వంశి,చారి,మండల నాయకులు అశోక్, బంగారు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వై.ఏపీ. నీడ్స్ జగనన్న కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** వై.ఏపీ. నీడ్స్ జగనన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం చిన్న రంగాపురం సచివాలయం నందు సచివాల యంకు సంబంధించిన ప్రజలకు ఇప్పటి వరకు 33కోట్ల 96 లక్షల28వేల 158 రూపాయల మొత్తం వెచ్చించి డిష్ ప్లే బోర్డ్ ఏర్పాటును మున్సిపల్ ఇంచార్జి శ్రీ వై.ఎస్.మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్ర మాల్లో భాగంగా రంగాపురం వార్డు సర్కిల్లో పార్టీ జండాను ఎగుర వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , స్టేట్ సివిల్ సప్లిస్‌డైరెక్టర్,పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి,జె.సి.ఎస్.ఇంచార్జ్ చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్‌కౌన్సిలర్లు శివ లక్ష్మీ,మహేశ్వర రెడ్డి, కో ఆప్షన్ చంద్రమౌళి, రసూల్ కన్వీనర్లు రామమూర్తి రెడ్డి, గంగిరెడ్డి, అనిత,కృష్ణయ్య, నాయకులు మల్లికార్జునరెడ్డి,కొండయ్య, శివ,సంపత్,నాగ రాజు,గంగిరెడ్డి, నాగరాజు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, గృహసారదులు,ప్రజలు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి- సిఐటియు

### జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి..



**కమలాపురం మేజర్ న్యూస్** : దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం వచ్చేనెల 8వ తేదీ నుంచి నిర్వహించే నిరవేదిక సమ్మెను జయప్రదం చేయాలంటూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. కమలాపురంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుటసోమవారం నిర్వహించిన అంగన్వాడిలా ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. వేతనాల పెంపు గ్రాటివిటీ అమలు తదితర అంశాలపై ఇప్పటికే పలు దపాలుగా విజ్ఞప్తి చేశామన్నారు. మార్చి 23వ తేదీన శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి అంగన్వాడీ యూనియన్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. మరోమారు అక్టోబర్ 9వ తేదీన అధికారులతో జరిగిన చర్చలలో కూడా అంగన్వాడిలా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 8వ తేదీ నుంచి అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేయాలని సిఐటియూతో పాటు ఇతర ట్రేడ్ యూనియన్లు నిర్ణయించాయన్నారు. ఈలోపు వివిధ రకాల నిరసనకార్యక్రమాలుచేపడుతున్నట్లు ఆయన వివ రించారు. ఇందులో భాగంగానే సమ్మె నోటీస్ ఇస్తు న్నట్లుఆయనచెప్పారు.యూనియన్ జిల్లా అధ్య క్షురాలులక్ష్మీ మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని అంగన్వాడీలకు తెలంగాణ కంటే మెరుగైన వేతనాలు ఇవ్వా లన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీ మన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు.రాష్ట్రంలోఉన్నఅన్ని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ల గా మార్చాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియునాయకులు ఎం రమేష్, భారతి కుమారి, ప్రభావతి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## త్రో బాల్ ,డిస్కస్త్రోలోలో రాష్టస్థాయికి ఎంపికైన పెండ్లిమరి కేజీబీవీ విద్యార్థులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని పెండ్లి మర్రి దగ్గర ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న, ఎం. అమృత అండర్ 14 త్రో బాల్, మరియు ఓ. ఐశ్వర్య డిస్కస్ త్రోలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు, కస్తూరిబాయి గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ కే .రెడ్డి జ్యోతి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలపై చక్కటి నైపుణ్యాన్ని ఇచ్చి రాష్ట్రస్థాయి ఎంపికకు కృషి చేసిన పీఈటి వాణి ని మొదట అభినందించారు. తదుపరి ఆమె పాఠశాల లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ, పాఠశాలలో బాలికలకు చక్కటి, వసతులతో, మంచి విద్యా బోధన చేసే ఉపాధ్యాయులచే చక్కటి విద్యను అందిస్తున్నామని, అలాగే జగనన్న గోరుముద్ద కూడా మెనూ ప్రకారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యరీత్యా సరియైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అందుకు తగిన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని మంచి ఫలితాలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థుల విద్యార్థులైన డిసెంబర్ నెల 12వ తేదీన, నంద్యాలలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జరిగే శిక్షణ కార్యక్ర మానికి పంపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోలేదు



**కడప మేజర్‌న్యూస్ :** స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ, ఈ నెల 6వ తేదీన మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని సాయినాథపురం కొత్తకోట్టాలు నివాసి మద్దెల సుబ్బరాయుడు భార్య మద్దెల స్మైలీ తన ఇంటికి పొజిషన్ పత్రం ఇవ్వాలని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వినతి పత్రం ఇచ్చారు దీనికి సంబంధించిన క్రింది స్థాయి అధికారులు అధికార దుర్వినియోగం చేసి ప్రజలకు అన్యాయం చేయుట గురించిఎ.పి. బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.బాల ఓబయ్య కడప నగరంలోని జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టరు ని కలసి స్పందన కార్యక్రమంలో వినతిపత్రాన్ని సమర్పించినారు. సోమవారంఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూజిల్లా అధికారుల వద్దకు స్పందన కార్యక్రమంలో ఇస్తున్న ఫిర్యాదులను, క్రింది స్థాయి అధికారులుతగు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయకపోగా, బాధితులకు ఇబ్బం దులకు గురిచేస్తూఅధి కార దుర్విని యోగానికి పాల్పడుతూ, బలవంతంగా వారి నుండి వేలి ముద్రలు సేకరించి సమస్య పరిష్కరించబడినదని కలెక్టరు కి నివేధికను అందచేస్తున్నారని జిల్లా కలెక్టరు ని కలిసి ఫిర్యాదు చేశామన్నారు.జిల్లా కలెక్టరు వినతి పత్రం పరిశీలించి అధికార దుర్వినియోగం చేసిన అధికారులపై తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.ఈకార్యాక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుబి.విజయ, మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ రవి, జిల్లా ప్రచార కార్యదర్శి సుధాకర్, మైదుకూరుమండల మహిళా మండలి అధ్యక్షురాలు సంతోషమ్మలు పాల్గొన్నారు.

# నూతన టెక్నాలజీలపై విద్యార్థులు దృష్టి సారించాలి

### – మిట్స్ కళాశాలలో హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు సోమవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు "నో – ఎస్.క్యూ.ఎల్, మాంగో డి బి మరియు స్కేలబుల్ ఈ – కామర్స్ సోలు షన్స్"పై హాండ్స్ ఆన్ వర్క్ షాప్ ను నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి చెన్నైకు చెందిన అల్టిమేట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ బి.ప్రభు మరియు చార్జిబి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ జి.నవీన్ కుమార్ లు ముఖ్య అతిథులుగా రిసోర్సు పర్సన్స్ గా పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో బి. మధు మాట్లాడుతూ (నో – ఎస్.క్యూ.ఎల్) అనునది డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యొక్క అడ్వాన్డ్ టెక్నాలజీ అని,ఇది నిర్మాణాత్మక మరియు సెమీ స్ట్రక్చర్డ్ డేటా ఒక ప్రతిపాదన తో డేటాను నిల్వ చేయడానికి రూపొందించబడింద న్నారు.పరిశ్రమల్లో లేదా ఇతర పెద్ద కంపెనీలలో డేటాను నిల్వ చేయడానికి పట్టికలను ఉపయోగించే రిలేషనల్ డేటాబేస్‌లు ఇందులో ఉన్నాయని ఆయన అన్నారు.డేటా స్ట్రక్చర్‌లలో మార్పు లకు అనుగుణంగా సౌకర్యవంతమైన డేటా మోడల్‌లను ఇందులో ఉపయోగిస్తామని, పెరుగు తున్న డేటాను సమాంతరంగా స్కేలింగ్ చేయుటకు నో – ఎస్.క్యూ.ఎల్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఈ డేటాను మాంగో డి బిలో పొందుపరుస్తామని ఆయన అన్నారు. విద్యార్థులు ఈ టెక్నాలజీపై పట్టు సాధించాలని,దీనిపై ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని ఆయన అన్నారు.మరో అతిథి జి.నవీన్ కుమార్ మాట్లాడుతూ మాంగో డి బి అనేది ఓపెన్ సోర్స్ డాక్యుమెంట్–ఆధారిత డేటాబేస్ అని,పెద్ద ఎత్తున డేటాను నిల్వ చేయడానికి రూపొందించబడిందన్నారు.నిల్వఉంచిన డేటాతో చాలా సమర్థవంతంగా పని చేయడానికి మరియు (నో – ఎస్.క్యూ.ఎల్) డేటాబేస్ క్రింద దీనిని వర్గీకరించ బడిందని అన్నారు.ఇది సి,సిం, సి,పైథాన్ మరియు డాట్ నెట్ వంటి అన్ని ప్రముఖ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ లకు అధికారిక డ్రైవర్ గా వాడుతారని ఆయన అన్నారు.ఈ రోజుల్లో ఫేస్‌బుక్, నోకియా, ఈబే, అడోబ్, గూగుల్ మొదలైన కంపెనీలు తమ పెద్ద మొత్తంలో డేటాను నిల్వ చేయడానికి మొంగోడిబిని ఉపయోగిస్తు న్నారని, విద్యార్థులు వీటిపై పట్టు సాధించాలని ఆయన అన్నారు.విద్యార్థులు ఈ నూతన టెక్నాలజీపై అవగహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ కుసుమ,కన్వీనర్ డాక్టర్ లోకేశ్వరన్,కో–ఆర్డినేటర్ నందిని మరియు కృష్ణవేణిలు పాల్గొన్నారు.



# బాబు బెయిల్ తో తెలుగుతమ్ముళ్లు సంబరాలు

### బత్యాల ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి రెగ్యులర్ బెయిల్ మంజూరైన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %d% రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి బ త్యాల చంగల్ రాయుడు ఆధ్వర్యంలో రాజంపేట పట్టణంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా పార్టీ శ్రేణులు బైపాస్ రోడ్డు నందు ఉన్న పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళు లర్పించి, భారీగా బాణాసంచా పేలుస్తూ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ ఎలాంటి తప్పు చేయని చంద్రబాబు గారిని అరెస్టు చేసి ఆధారాల్లేకుండా జైల్లో ఉంచడం దారుణం అన్నారు. ఎప్పుడైనా న్యాయం ధర్మ గెలుస్తాయని చంద్రబాబుకు ముందుగా మధ్యంతరం బెయిల్ మంజూరు చేసి తర్వాత గౌరవ హైకోర్టు రెగ్యులర్ బెలుల్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు ని అక్రమంగా నిర్బంధించి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు.ఇలితప్పుడు కేసులు పెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను తరువాత అరెస్ట్ చేద్దువు గాని ముందుగా మీ చిన్నాన్న చంపిన వారిని పట్టుకుని అరెస్ట్ చేయి జగన్ రెడ్డి..!తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నువ్వు చేసిన స్కాములు అన్ని బయటపెట్టి నువ్వు నీ జీవితకాలం జైల్లోనే గడిపేలా చేస్తామని పేర్కొన్నారు.అలాగే రాజంపేట నియోజకవర్గం లోని అన్ని మండల, గ్రామ, వార్డులలో చంద్ర బాబుబెయిల్పైసంబరాలుజరుపుకోవాల న్నారు.ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బల్క్ మిల్క్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా

### పలుచోట్ల వైసిపి జెండాలు ఆవిష్కరణ




**అన్నమయ్య బ్యూరో మేజర్‌న్యూస్ :** మండలంలోని పెద్దివీడు గ్రామ పంచాయతీ నందు బల్క్ మిల్క్ సెంటర్ ను రాజంపేట శాసనసభ్యులు మేడా వెం కట మల్లికార్జున రెడ్డి సోమవారం ప్రారంభిం చారు. అనంతరం సచివాలయం నందు వైఎస్ ఆర్సిపి ప్రజా ప్రతినిధులు మరియు నాయకులతో కలిసి వైయస్సార్సీపి జెండాను ఎగరవేశారు. అదే విధంగా సానిపాయలోనీ సచివాలయం వద్ద వైఎస్ఆర్సిపి జెండాను ఆ గ్రామ సర్పంచి నేతి ఆంజనేయులు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. అదేవిధంగా గ్రామంలో తిరిగి జగనన్నే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న దానిపై ప్రజలను అడిగి ఇల్లు తిరిగి పలు విష యాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కు మండల నాయకులు కార్యకర్తలు శాలువా కప్పి గజమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి , ఎంపీడీవో మల్లేశ్వరి, , వీరబల్లి మండల వైసీపీ నాయకులు గాలివీటి. వీరనాగిరెడ్డి , వి ఆర్ గ్రూప్ చైర్మన్ వి.ఆర్.రెడ్డి వీరబల్లి మండల జేసీఎస్ కన్వీనర్ నరేష్‌స్వామి,పెద్దివీడు సర్పంచ్ తాటిగుట్ల. నాగిరెడ్డి ,సంఘం వాండ్లపల్లి సర్పంచ్ నరసింహులు స్వామి ,ఎంపీటీసీఆంజనేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు గోవిందరెడ్డి సొసైటీ ప్రెసిడెంట్, సీనియర్ వైసీపీ నాయకులు , సంజీవ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి , సర్పంచులు గోపినాథ్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి మాజీ సర్పంచులు కుళ్లాయి రెడ్డి , మాజీ సర్పం చులు,తిమ్మారెడ్డి,లక్ష్మయ్య,వైఎస్ఆర్సిపినాయ కు లుమట్లిరెడ్డివారిపల్లెఅనిల్‌రెడ్డి,సచి వాల య కన్వీ నర్,నరేష్ నరేంద్రనాయుడు,వైసీపీ నా య కు లు సచివాలయసిబ్బందివైసీపీకార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్తీక సోమవారం వీరభద్ర స్వామి వారికి పల్లకి సేవ



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో కార్తీక మొదటి సోమవారం సందర్భంగా సాయంత్రం శ్రీ వీరభద్ర స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తు లకు పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవం నందు కన్నడ భక్తుల తోపాటు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్తీకమొదటిసోమ వారం సంద ర్భంగా ప్రత్యేక పూజల అనం తరం శంకరయ్య స్వామి, కృష్ణయ్య స్వామి, చంద్రశేఖర్ స్వామి, శశిధర్‌స్వామి,నాగేశ్వరయ్య స్వామి, మల్లికా ర్జున స్వాములు భక్తులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ,ఆలయఈవో రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి జనసేన - టిడిపి కార్యక్రమానికి విశేష స్పందన

### - జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి జనసేన - టిడిపి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు వెల్లడిం చారు.జనసేన - తెలుగుదేశం ఇంటింట ప్రచారం లో భాగంగా సోమవారం కురవంకలో జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు శ్రీమతి దారం అనిత,తులసి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరిప్రసాద్,గోపికృష్ణ గుణ,శివ చంద్రశేఖర్,కిరణ్ కుమార్ రెడ్డి,లక్ష్మి,సుశీల,భార్గవి మరియు తెలుగుదేశం నాయకులు కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి మోహన్,తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జ్ వినోద్ కుమార్, ఈశ్వర్ ,నారాయణ, జబీర్, అంజినప్ప తెలుగ ుదేశం కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లా డుతూ జనసేన - టిడిపి కూటమి అధికారంలోకి వస్తే చేకూరే లబ్ధిని, వైకాపా అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తున్నా మన్నారు.అదేవిధంగా టిడిపి అధినేత చంద్రబాబు



నాయుడుకు కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం శుభ పరిణామన్నారు.టిడిపితో కలిసి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లి తద్వారా వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపి - జనసేన కూటమి గెలుపునకు శాయశక్తులా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

# వేంపల్లి అబ్దుల్ ఖాదర్‌కు పుత్ర వియోగం

### పరామర్శించిన నల్లారి కిషోర్ రెడ్డి



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



అన్సరుల్లా ఫైల్ ఫోటో

**కలికిరి మేజర్ న్యూస్ :** ప్రముఖ సాహితీవేత్త ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయి సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్ కుమారుడు, ఆంధ్రభూమి దినపత్రిక పూర్వ విలేఖరి అన్సరుల్ల అనారోగ్యంతో ఆదివారం రాత్రి హఠాన్మరణానికి గురయ్యారు. మరుసటి రోజు మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మృతుడు అన్సరుల్లకు నివాళులర్పించి, తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎంపీపీ వేంపల్లి సూర్యహాన్, స్థానిక సర్పంచ్ ఆర్ ప్రతాప్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, ఉల్మాయే హింద్ జిల్లా కార్యదర్శి ఎండి ముస్తఫా, ఎస్సీ, ఎస్టీ స్థానిక నేతలు అగస్టీశ్వర్, వర్మ, వైసిపి నేత రవి కుమార్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నేతలు అబ్దుల్ ఖాదర్ ను పరామర్శించారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాలు

### జెసిఎస్ కన్వీనర్ పార్లపల్లి కిషోర్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం తొలి సోమవారం పురస్కరిం చుకొని పులివెందుల లోని స్థానిక మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు అయ్యప్పమాల,శివమాలధారణచేసినభక్తులకుఅన్నదానం ( భిక్ష) వైఎస్సార్సీపీ నాయకులు జే సిఎస్ పట్టణ కన్వీనర్ పార్లపల్లి కిషోర్ సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాలను మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , ఛైర్మన్ వరప్రసాద్ , డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డిచేతులమీదుగాఅన్నప్రసాదాలను స్వాములకు అందించడం జరిగింది. కార్యక్రమం లో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు యర్రా వెంకట్ సుబ్బయ్య, రసూల్, దాసరి చంద్రమౌళి, అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు



# ఘనంగా గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమము

**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరులోని గ్రంధాలయంలో56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంధాలయ నిర్వాహకులు కే.హరికృష్ణ ఘనంగా నిర్వహించారు.ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.పద్మనాభం ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీరోజుఒకగంట సేపు అయినా గ్రంధాలయానికి రావడం పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం గ్రంధాలయ వారోత్సవాలలోభాగంగానిర్వహించినవ్యాసరచన,చిత్రలేఖన పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.సి వెంకటేశ్వర్లు, బి.వీరశేఖర్ పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
21 నవంబర్ 2023

## టీడీపీ అధికారంలోకి రాగానే రైతుకు ఏడాదికి 20వేలుఆర్థిక సహాయం: నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ల గారెడితో నిరుద్యోగులకు మోసం చేస్తూ యువత బతుకుల్లో అంధకారం, తీవ్ర నిరాశ మిగిల్చి,ఉపాధిలేక తప్పుదోవ పడుతున్న యువత జగన్ రెడ్డి కు ఓటు అన్న ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలని, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి యువతకు పిలుపు నిచ్చారు.ఆయన పీలేరు పట్టణంలోని బాబుషూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆర్ టి సి నల్లగుట్ట తదితర ప్రాంతాల్లో పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంచారు. ఆయన రాకతో ప్రజలు,మహిళలు హారతులిచ్చి పూల వర్షం కురిపించారు.ఆయనమాట్లాడుతూ రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా అరాచకాలు, అన్యాయాలు,అక్రమ అరెస్ట్ లు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ప్రశ్నించిన వారిపై ఎదురు దాడులు జరుగుతున్నాయన్నారు. అక్రమకేసులు నమోదు చేయడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని, పథకం ప్రకారం ప్రతి పక్షాలను రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమకేసులు, అరెస్ట్ లు చేస్తున్నారని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.ఆయన మాట్లాడుతూ వైకాపా వైఫల్యాలను, అవినీతిని ఎవరైతే గట్టిగా ప్రశ్నిస్తారో వారిని లక్ష్యంగా చేసుకొని ఏ దాడిలో పాల్గొనక పోయినా పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి అరెస్ట్ లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.నాలుగున్నరేళ్ళల్లో వైకాపా ప్రభుత్వం సాధించిన ఘన కార్యం కేసులు, కోర్టులు, జైలు, బెయిలు అన్న నినాదంతో ముందుకు పోతుందని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లో పడగొట్టిన ప్రజావేదిక సాక్షిగా చంద్రబాబు అరెస్ట్ వరకు రాష్ట్రంలో తరచూ విపక్షాలు,వారి కార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయని అందుకు ఆగిన అమరావతి సాక్ష్యంగా నిలిచిందని అన్నారు. 29వేలమంది రైతులు రాష్ట్ర రాజధాని కోసం స్వఛ్ఛందంగా 35 వేల ఎకరాల భూములు సేకరించి నిర్మాణాలు చేపడితే బూడిదలో పోసిన పన్నీరులా మిగిల్చారని, రైతుల ఆవేదనలు, ఆర్తనా దాలు,ప్రభుత్వానికి పట్టావా అంటూ ప్రశ్నించారు. తెలుగు దేశంపార్టీ అధికారం రాగానే రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ, అన్నివిధాలుగా అదు కొంటుందని అన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో రైతులు ఉపయోగిస్తున్న 17.85 లక్షల పంపుసెట్లకు రోజుకు 9గంటలు ఉచిత విద్యుత్ అందించిన ఘనత తెలుగు దేశం పార్టీదేనని అన్నారు.ఈకార్యక్ర మంలో టీడీపీ-జనసేన నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాలు,నల్లారి అభి మానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాని జయప్రదం చేశారు.

## రాష్ట్రస్థాయి 14 బాయ్స్ కబడ్డీ రెండో స్థానం కలసపాడు విద్యార్థులు



**కలసపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయిలో చిట్వేలులో జరిగినటువంటి అండర్ 14 బాయ్స్ కబడ్డీ టీం నందు కడప జిల్లా తరఫున స్థానం సంపాదించి స్టేట్ మీట్ లో రెండవ స్థానం పొందిన కడప జిల్లా జట్టు జిల్లా జట్టులో క్రీడాకారులుగా కలసపాడు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి కే వినోద్ మరియు ఎగువ రామాపురం విద్యార్థి ఓబుల్ రెడ్డి ద్వితీయ స్థానం సాధించారు వీరిని వ్యాయామ ఉపాధ్యాయులు సగిలి సుమన్ సురేష్ రవి కుమార్ లు అభినందించారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మెర్సీమాలిని రామ బ్రహ్మానందరెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

## పనిముట్లు లేవని మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరణ



**మదనపల్లె,మేజర్న్యూస్ :** పనిముట్లు లేవని మదనపల్లి మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించారు.ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్, మదనపల్లి సెక్రటరీ నాగరాజులు మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు సోమవారం ఉదయం 5:30 నుండి విధులుబహిష్కరించడం జరిగిందని,గత సంవత్సరం నుండి పనిముట్లు లేవని పలుదఫాలు వినతి పత్రం ఇచ్చినా,ఈనెల 6వ తేదీన స్పందనలో మున్సిపల్ కార్మికులకి పనిముట్లు ఇవ్వాలని, లేని పక్షంలో 20వతారీఖున విధులు బహిష్కరిస్తామని వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు.కానీ మున్సిపల్ అధికారులు ఆ స్పందనలు ఇచ్చిన వినతి పత్రంకూడాచూడలేదు,మా సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కరోనా సమయంలో పనిచేసిన కార్మికులకు 45 రోజుల వేతనం ఇవ్వాలని కూడా అడగడం జరిగిందని,ఆరు నెలలకు ముందు కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకుంటే మేము 10 రోజుల లోపు చేస్తామన్న అధికారులు ,ఇంతవరకు ఆ సమస్య పరిష్కరించుకపోవడం తో సమ్మెబాట పట్టడం జరిగింది.ఈ నేపథ్యంలో ఏఈ శిరీష దీనిపై స్పందిస్తూ ఒక నెలలోపు మీ సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో కార్మికులందరూ విధులకు హాజరవడం జరిగిందన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో మదనపల్లి పట్టణ కార్యదర్శితిరుమలప్ప,మున్సిపల్ యూనియన్ నాయకులు, పృధ్వీరాజ్, మధు, వాసు, భాగ్యమ్మ, వరప్రసాద్,ఇంద్రాణి,గోపాల్,కార్మికులు పాల్గొన్నారు.

## అన్నమయ్య వరద బాధితులను వెంటనే ఆదుకోవాలి

### జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్



**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** అన్నమయ్య వరద బాధితులను వెంటనే ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ డిమాండ్ చేశారు. సోమవారం అన్నమయ్య డ్యాం వరద బాధితులను ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం సొంత జిల్లా అయిన కడప జిల్లాలో అన్నమయ్య డ్యాం ఆనకట్ట తెగి ఊళ్లకు ఊళ్ళు కొట్టుకుపోయి అపారంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగి రెండు సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. ఈ చేతకాని, చేవలేని ప్రభుత్వం ప్రజలకు చేసింది మాత్రం సూన్యమని ధ్వజమెత్తారు. బాధితులకు సాయంగా మొదటి నుంచి ఆదుకుంది ఒక్క జనసేన పార్టీ మాత్రమే అని ఆయనగుర్తుచేశారు. అయితే ఈ వైసీపీ ప్రభుత్వ వైఖరి చెవుటోడి చెవిలో శంఖం ఊదినట్టు ఉందన్నారు. బాధితులను ఆదుకోవాలని వైసీపీ ప్రతినిధులకి, ప్రభుత్వ అధికారులకు పలుమార్లు విన్నపాలు చేసినప్పటికి బాధితులని పట్టించుకోలేదని ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేన్నారు. తక్షణమేవరదబాధితులనుప్రభుత్వంఆదుకోవాలనిలేని పక్షంలో రోడ్డులెక్కి ఉద్యమించడానికి సైతం జనసేన పార్టీ వెనకాడబోదని అతికారి దినేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలనుంచిజనసేననాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు హర్షణీయం

### - ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకుల సంబరాలు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** స్కిల్ డెవలప్మెంట్ కేసులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకి రెగ్యులర్ బెయిల్ రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ టిడిపి రాజంపేట అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకొన్నారు.సోమవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అరాచక వైకాపాను మట్టి కరిపించడానికి తొందరలోనే చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి రావడానికి శ్రీకారం చుట్టనున్నారని వెల్లడించారు. చంద్రబాబు నాయుడు బెయిల్ రాకతో రాష్ట్రానికి నిజమైన దీపావళి వచ్చిందన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కఆధారం కూడాచూపలేకపోవడంతోకోర్టుచంద్రబాబు నాయుడుకి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింద˘న్నారు. కోర్ట్ తీర్పు వచ్చిన రోజు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజన్నారు.రానున్న ఎన్నికల్లో వైకాపాను పతనం ఖాయమని ఆయన హెచ్చరించారు. తొందరలోనే రాష్ట్రానికి పట్టిన శని తొలగి పోతుందన్నారు. అనంతరంటిడిపి తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు మాట్లాడుతూకోర్టు నిర్ణయంతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం ఏర్పడింద న్నారు. చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులో ఎలాంటి ఆధారాలు లేక పోవడంతో కోర్ట్ నిర్ణయం వెలువరించడం జరిగిందనిచెప్పారు.ఈ నిర్ణయంతోనే వైకాపా పతనం కాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.టిడిపి నాయకులు నవీన్ చౌదరి మాట్లాడుతూతెలుగుదేశంపార్టీ రెట్టింపు ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలో దూసుకుపోనుంద న్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు రాటకొండ మధుబాబు, నవీన్ చౌదరి, రామ కృష్ణ,దుర్గాప్రసాద్, రాజన్న, రమణ, అరుణ్ తేజ, గండికోట గణేష్, విజయమ్మ, పూలమురళి, విద్యా సాగర్,మహేష్ లు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ మంజూరుతో టీడీపీ నాయకులు సంబరాలు...

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** స్కిల్ స్కాం కేసులో టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో బి. కొత్తకోట మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. సోమవారం బి.కొత్తకోట నగర పంచాయతీలోని జ్యోతి బస్టాండ్ లో బాణాసంచా కాల్చి, చంద్రబాబు నాయుడు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బి. కొత్తకోట టౌన్ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, మాజీ ఉపసర్పంచ్ షెమీవుల్లా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు చాకన రాజా, కుడుం రంజిత్ కుమార్, దేవుడు నాగరాజు, బండి రమణ, వెంకట నారాయణ, రాధాకృష్ణ, శివ రాజా, అంజి, గోపి, రెడ్డప్ప, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## 56వ గ్రంథాలయ వారోత్సవాలకు గొప్ప ముగింపు

### - విద్యార్థులకు బహుమతులు ప్రదానం



**కురబలకోట,మేజర్న్యూస్ :** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు కురబలకోట శాఖా గ్రంథాలయం నందు ఘనంగా నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ పేర్కొన్నారు. సోమ వారం జరిగిన ముగింపు వేడుకలకు ఎంపీపీ దస్తగిరి, జడ్పిటిసి బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి,ఎండిఓ దిలీప్ కుమార్,ఉపసర్పంచి రజిని రాజశేఖర్, కన్వీనర్ హరినాథ్ రెడ్డిలు హాజరయ్యారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వివిధ రకాల ఆటల పోటీలు,వ్యాసరచన, వక్తృత్వ,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సంద˘ర్భంగా ఎంపీపీ దస్తగిరి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, ప్రతిరోజు గ్రంథాలయ పుస్తకాలు చదివి తమ విజ్ఞానాన్ని పెంచు కోవాలన్నారు.అనంతరం జడ్పిటిసి జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి,ఎంపిడిఓ దిలీప్ కుమార్ మాట్లా డుతూ గ్రంథాలయం ఒక పుస్తక భాండాగారం లాంటిదని, విజ్ఞానం అనంతమైనదని, కష్టపడి చదివి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అనం తరం వక్తులు మాట్లాడుతూ విద్య సముపార్జనకు పుస్తకాలే సోపానాలని,పుస్తకాలు విజ్ఞాన ద్వారాలని, పుస్తకాలే సరైన నేస్తాలని తెలిపారు.అనంతరం గ్రంథాలయాధికారి బి.చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ పిల్లలందరూ తమ గ్రంథాలయానికి విచ్చేసి పుస్తకాలుపఠనంగావించి విజ్ఞానాన్ని పొందాలనికోరారు.గ్రంథాలయవారోత్సవాలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.నాగమణి, గ్రంథాలయ సిబ్బంది ఏ.పద్మావతమ్మ ప్రజలు గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్** : స్థానిక పట్టణంలోని గ్రంథాలయం బాల బాలికల గ్రంథాలయము, 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశము సోమవారం నిర్వహించడమైనది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్పర్సన్ భీమినిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ,అనిబిసెంట్ మున్సిపల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుర్రప్ప, మున్సిపల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర , గౌతమ్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ రిటైర్డ్ అగ్రికల్చరల్ ప్రొఫెసర్ టి సి మునిస్వామి నాయుడు, కవి ,రచయిత జింకా సుబ్రహ్మణ్యం , దొరసాని పల్లె మున్సిపల్ పాఠశాల మాథ్స్ ఉపాధ్యాయులు సంజీవ రెడ్డి ,రిటైర్డ్ టీచర్ శ్రీనివాసులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యార్థులు మీ సమయం అంతా టీవీలకు సెల్ ఫోన్ లకు వాడడానికి ఉపయోగించకుండా ఆట పాటలతో పాటు చదువును నిర్లక్ష్యం చేయకుండా చదువుకొని మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మీ టీచర్లకు మంచి పేరు తీసుకురావాలని మాట్లాడారు. మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు శ్రీ రవీంద్ర సార్ మాట్లాడుతూ సమాజంలో అబ్బాయిలతో పాటు ఈక్వల్ గా అమ్మాయిలు కూడా అభివృద్ధిల చెందుతున్నారు ఇది ఎంతైనా హర్షించదగ్గ విషయము ప్రస్తుతం గ్రంథాలయంలో అమ్మాయిలే అధికంగా పోటీ కార్యక్రమములు పాల్గొని విజేతలుగా ఇక్కడ నిలిచారు విజేత అమ్మాయిల సంఖ్య అధికంగా ఉంది అమ్మాయిలు అన్ని రంగాలలో ముందంజలో ఉంటున్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కూడా వాళ్లను మరింత అభివృద్ధి వైపు పయనించే విధంగా ప్రోత్స హించాలని తెలిపినారు .అలాగే గ్రంథాలయ వారో త్సవాలు సమయంలోనే కాకుండా మిగతా సమయంలో కూడా మీరందరూ గ్రంథాలయానికి వచ్చి గ్రంథాలయాన్ని గ్రంథా లయములో ఉన్న పుస్తకాలను చదివి చక్కగా మీ యొక్క భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అదేవిధంగా గౌతం పాఠశాలడైరెక్టర్ రిటైర్డ్ ప్రొఫెసర్ టిసి మునిస్వామి నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఒకానొక సందర్భంలో హెూల్ ఇన్స్టిట్యూషన్ కు గ్రంథాలయం ఒక హార్ట్ లాంటిది.. నాలెడ్జ్ ఈజ్ ఏ బ్యాంక్ , బ్యాంకులో అన్ని రకాల కరెన్సీలు ఉన్నట్లే గ్రంథాలయంలో కూడా అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి కాబట్టి నేను ఆచార్యఎన్జీరంగా విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా మరియు అసోసి యేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ గా పనిచేస్తున్న కాలంలో విద్యార్థులకు లేటెస్ట్ నాలెడ్జి అందించడం కొరకు నేను ప్రతిరోజు ఒక గంట పాటు గ్రం థాలయములో గడిపి గ్రంథాలయంలో నేర్చుకునే వాడిని విద్యార్థులకు లేటెస్ట్ నాలెడ్జిని గ్రంథాల యం ద్వారా సంపాదించి చెప్పేవాడిని. ప్రస్తుతం రకరకాల లైబ్రరీస్ వర్చువల్ లైబ్రరీస్, డిజిటల్ లైబ్రరీ రకరకాల లైబ్రరీస్ అందుబాటులో ఉన్న ప్పటికీ నేరుగా గ్రంథాలమునకు వెళ్లి ఒక హార్డ్ కాపీ చేతిలో పెట్టుకొని చదివితే ప్రత్యక్షంగా పుస్తకం చేతిలో పెట్టుకొని చదవడం వలన ఎక్కువ కాలం జ్ఞాపకం ఉంచుకోవచ్చు కాబట్టి విద్యార్థులకు మీరు అవకాశం ఉన్నప్పుడల్లా సమయం దొరికినప్పుడల్లా గ్రంథాలయమునకు వచ్చి నీకు నచ్చిన పుస్తకమును తీసుకొని అర్ధగంట నుండి గంట వరకు గ్రంథాలయంలో గడిపి పుస్తక పఠనం గావించడం వలన జ్ఞానం సమకార్జున జరుగుతుంది భవిష్యత్తుకు తోడ్పడుతుంది అని మునిస్వామి నాయుడు విద్యార్థుల నిర్దేశించి ప్రసంగించారు .ప్రముఖ రచయితల సాహితీవేత్త జింకాసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రంథాలయంతో దాదాపు నాకు 28 సంవత్సరాల అనుబంధం ఉందిఎవరైతేగ్రంథాలయమునకు వచ్చి చదువుకుం టారు వారే మహనీయులు అవుతారు, విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ వారానికి ఒక పద్యం చొప్పున సంవత్సరానికి 54 పద్యాలు నేర్చుకోవచ్చు అని విద్యార్థుల సాధన చేస్తే బాగుంటుందని అలా నేర్చుకోవడం ద్వారా భాష మీద పట్టుత్వము సంపాదించుకోవచ్చు మరియు ధారణ శక్తి వస్తుంది ఉత్తమ పౌరులు కోవడానికి తోడుపడుతుంది చదవడం అనేది ఎదగడానికి తోడ్పడుతుంది ఎదగాలంటే చదవాలి అని ప్రముఖ రచయిత జింక సుబ్రహ్మణ్యం విద్యార్థులను తల్లిదండ్రులకు తెలిపారు. అనిబీసెంట్ మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రప్ప,కిగౌతమ్ హై స్కూల్ డైరెక్టర్ మునిస్వామి నాయుడు కి శాలు వలతో సన్మానించడం అయినది.ఈ కార్యక్రమంలో అనీబిసెంట్ మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీ గుర్రప్ప,,మునిసిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రవీంద్రుడు మరియు దొరసానిపల్లి జడ్పీహెచ్ పాఠశాల మ్యాథ్స్ అసిస్టెంట్ సంజీవరెడ్డి, రిటైర్డ్ ,టీచర్ శ్రీనివాసులు, రామేశ్వరంచిల్డ్రన్స్లైబ్రరీరికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాబ్ ,హెల్పర్ నాగలక్ష్మి దేవి పాల్గొన్నారు వారం రోజులపాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు చేతుల మీదుగా బహు మతులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమం ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిని శ్రీమతి టి తిరుపతమ్మ ఆధ్వర్యంలో జరిగింది.

# వైకాపా ప్రభుత్వం అరాచకా పాలనకు చమర గీతం పాడాలి

- 1.65 లక్షల కోట్లు అవినీతి - ప్రజలను పరిపాలన అందిస్తారని ఎన్నుకుంటే

- ఆయన దోపిడీని పరిపాలన అనుకుంటూ సాగిస్తున్నారు - బిసి వై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్





**పులివెందుల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుంచి కార్యకర్తల వరకు రాష్ట్రాన్ని దోపిడి చేశారని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై లక్ష 65 వేల కోట్ల రూపాయలు అవినీతి చేశారని ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ పౌరుషానికి, పులివెందుల మంచితనానికి చెడ్డ పేరు తీసుకువచ్చి, ఈరోజు రౌడీ సీమ అంటూ సంబోధన కొంతమంది చేస్తూ ఉంటే బాధ వేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శంకుస్థాపనలతో పరిశ్రమ లంటు జిల్లా వాసులను మోసం చేశారని, జగన్ ఆగడలతో పక్క రాష్ట్రంలో తల్లి ,చెల్లి తల దాచుకున్నారని, అధికారం కోసం బాబాయ్ వివేకానే అంతమొందించిన వ్యక్తి జగన్ అన్నారు.జగన్ అవినీతి పై పోరాటం పులివెందుల నుంచే తొలి అడుగు వేస్తామన్నారు.24 గంటల్లో అవినీతి చేయలేదని ప్రమాణం చేస్తే వైకాపా జెండా పట్టుకుంటా అన్నారు.

# కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్...

- నిందితుడు గుర్రంకొండ మండలం ఎల్లంపల్లి రెడ్డప్ప...

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్** : కర్ణాటక రాష్ట్రం నుంచి గుర్రంకొండ మండలంలోని ఎల్లంపల్లికి బైకులో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న నిందితుడు గుడిసి రెడ్డెప్ప (35)ను సోమవారం మంగళగిరి ఎస్ ఈ బి టాస్క్ ఫోర్స్,మదనపల్లిసెబ్ సీఐ శ్రీహరి రెడ్డి లు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కురబలకోట మండలం లోని అంగళ్లువద్ద ఏకకాలంలో దాడులు నిర్వహించగా, దాడుల్లో ద్విచక్ర వాహనం సహా రూ. 50 వేల విలువైన ఐదు కేసులోని (272) కర్ణాటక మద్యం ప్యాకెట్లను గుర్రంకొండ మండలం ఎల్లంపల్లి కి చెందిన గుడిసి రెడ్డప్ప దగ్గర సీజ్ చేశామన్నారు. అనంతరం నిందితున్ని స్థానిక సెబ్ పోలీస్ స్టేషన్ కు తరలించి అతనిపై అక్రమ మద్యం తరలింపు పైకేసునమోదుచేసిఅరెస్టుచేసినట్లుసిఐ తెలిపారు. కాగాపట్టుబడిననిందితుడుగతంలో కూడా పలు మార్లుకర్ణాటకమద్యంవిక్రయిస్తూ అరెస్ట్ అయ్యాడని చెప్పారు. పాత నేరస్తుడిగా గుర్తించి నిందితునికి బెయిల్ రాకుండా కృషి చేస్తామని సీఐ తెలిపారు



# న్యాయం గెలుస్తుందని తాము ముందు నుంచి చెబుతూనే ఉన్నాం

- చంద్రబాబు బెయిల్ పై మండిపల్లి హర్షం



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** న్యాయం గెలుస్తుందని తాము మొదటి నుంచి చెబుతూనే ఉన్నామని ఇప్పుడు అదే నిజమైందని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుకు బెయిల్ రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తమ అధినేత చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా 53 రోజులు అన్యాయంగా జైలులో పెట్టారని మండిపల్లి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఒక్క ఆధారం కూడా చూపించలేక పోయార న్నారు. సుప్రీంకోర్టులో రేపు క్వాష్ పిటిషన్ పై కూడా సానుకూలంగా తీర్పు వస్తుందని మండిపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబును బయటికి రానివ్వకుండా వైసిపి వ్యవస్థలను ఎంతగా మేనేజ్ చేసినా చివరకు న్యాయం గెలిచిందన్నారు. త్వరలో ఆయన ఎలాంటి తప్పు చేయలేదని కోర్టులే చెబుతాయని, ఇకనుంచి చంద్రబాబును, లోకేష్ ను ఆపడం ఎవరి తరం కాదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, వీటన్నింటికీ జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని స్పష్టం చేశారు.

# గ్రంథాలయ ముగింపు 56వ వారోత్సవాలు

- బహుమతులు అందజేసిన హెచ్ఎం వీరయ్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గ్రంథాలయ 56వ వారోత్సవాలు దువ్వూరు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించారు. సోమవారము గ్రంథాలయంలో ముగింపు రోజున దువ్వూరు జిల్లా పరిషత్ హై స్కూల్, శ్రీ శిరిడి సాయి హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు గెలుపొందిన వారికి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరయ్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వీరయ్య మాట్లాడుతూ పిల్లలు పాఠశాల సెలవు రోజుల్లో గ్రంథాలయాలకు వెళ్లి కథల పుస్తకాలు, న్యూస్ పేపర్లు, స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలు, వంటివి చదివి జ్ఞాపకశక్తి పెంచుకోవాలని ఆయనసూచించారు.కార్యక్రమంలో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన 67వ రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గత మూడు రోజుల నుంచి చిట్వేలి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ అండర్ 14 పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి బాలుర కబడ్డీ పోటీలలో కడప కర్నూల్ ఫైనల్లో పోటీపడి హెూరాహెూరీగా జరిగిన మ్యాచ్లో చివరికి కర్నూలు విజేతగా నిలవడం జరిగింది బాలికలకు సంబంధించిన పోటీలో శ్రీకాకుళం చిత్తూరు జిల్లాలో పోటీ పడగా శ్రీకాకుళంవిజయంసాధించడంతోక్రీడాపోటీలుముగిసినాయిసెమీ ఫైనల్ మ్యాచ్లో కడప విజయనగరం జిల్లా పోటీ పడినప్పుడు కడపజట్టులోని కోడూరు ప్రాంతపువాసిహెచ్ఎంఎస్ స్కూల్ విద్యార్థి కనబరిచిన విరోజిత ప్రతిభ కారణంగా కడప ఫైనల్ కు వెళ్లినది తరువాత బహుమతి ప్రధానోత్సవం జరిగింది



# ఇళ్లల్లో చోరీలకు పాల్పడే అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్..

- 100 గ్రాముల బంగారు ఆభరణాలు, 50 వేల నగదు, బైకు సీజ్..
- ఐదు మంది ముఠాలో ఇద్దర్ని అరెస్ట్ చేయగా మరో ముగ్గురు పరార్..
- మదనపల్లి పరిసరాలలో 20 చోరీ కేసుల్లో నిందితులుగా గుర్తింపు..
- నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించిన డి.ఎస్.పి కేసప్ప....



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** అంతరాష్ట్ర దొంగలను మదనపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన నిందితుల వద్ద రూ. 8 లక్షల విలువైన 100 గ్రాముల బంగారం, 50,000 నగదు, ఒక బైకును సీజ్ చేశారు. అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టుకు సంబంధించి మదనపల్లి డిఎస్పీ కేశప్ప కార్యాలయంలో మీడియాకు డిఎస్పీ కేశప్ప, తాలూకా సీఐ సత్యనారాయణ, ఎస్ ఐ సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఉమ్మడి చిత్తూరు జిల్లా, మదనపల్లి పట్టణ పరిసర ప్రాంతాలలో ఇళ్లల్లో జరుగుతున్న వరుస చోరీలను నిరోధించే క్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లి డిఎస్పీ %ఖ%.కేశప్ప పర్యవేక్షణలో మదనపల్లి తాలూకా పోలిసు స్టేషన్ ఇన్స్పెక్టర్ %ూ%. సత్యనారాయణ నేతృత్వంలో స్పెషల్ పార్టీ బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించా మన్నారు. ఇందులో భాగంగానే గతంలో మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు మదనపల్లె పట్టణ పరిసర ప్రాంతాలలో ఇళ్లల్లో దొంగతనాల కేసులకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కొన్ని నేరాలకు పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను గుర్తించడం జరిగిందన్నారు. వారిపై నిఘా పెట్టి మదనపల్లి పట్టణం మోతీ నగర్ కు చెందిన ఎస్ .షాహిద్ భాష (20), తమిళనాడు రాష్ట్రం గుడియాత్తం పట్టణానికి చెందిన ఎన్. అహ్మద్ భాష(31)లను మదనపల్లి పట్టణంలోని బసినికొండ సచివాలయం సమీపంలో అరెస్టుచేసి వారి వద్ద సుమారు 100 గ్రాముల బంగారు ఆభరణాలు (చోరీ సొత్తు) మరియు 50వేల రూపాయలు నగదు, బైకును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇంకా ముఠాలోని ముగ్గురిని అరెస్టు చేయాల్చి ఉందన్నారు. మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు ముఖ్యమైన గమనిక మీరు బయట ఊర్లకు వెళ్ళినప్పుడు విలువైన బంగారు ఆభరణాలు నగదును ఇంటిలో పెట్టి వెళ్ళరాదు ఏదైనా బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాల్సిందిగా మరియు మీరు బయట ప్రాంతాలకు వెళ్ళినప్పుడు లాక్డ్ హౌస్ వివరాలను తప్పకుండా మీకు సంబంధించిన పోలీస్ స్టేషన్ నందు సమాచారం ఇచ్చిన ఎడల మేము మా సిబ్బందితో ప్రతిరోజు అప్రమత్తంగా ఉంటామని తెలిపారు.

**ప్రతిభ పోలీసులకు రివార్డులు :** ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు డిఎస్పి కేశప్ప క్యాష్ రివార్డులను ప్రకటించారు. నిందితులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన కానిస్టేబుల్ రాఘవరెడ్డి, శంకర, నరసింహులు, మహమ్మద్, దిలీప్, ప్రసాద్ నాయక్, శివ, రామ్మూర్తి లకు కేసరి వార్డులను అందజేసి ఎస్పికి నివేదించారు.

# సమస్యల సాధనకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఓ తాటి పైకి రావాలి

రాష్ట్ర స్థాయి మహాసభను జయప్రదం చేయాలి – ఏపీ ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు..





**కడప మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారి సమస్యల సాధన కోసం ఒక తాటిపైకి రావాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు పిలుపునిచ్చారు, డిసెంబర్ 10వ తేదీన విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్ లో జరిగే రాష్ట్ర స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభను జయప్రదం చేయాలన్నారు, ఈ మహాసభకు సంబంధించి సోమవారం కడప రెవిన్యూ భవనంలో పోస్టర్ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు, ఈ మహాసభకు కడప జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొనాలన్నారు, ఈ రాష్ట్ర స్థాయి మహాసభకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి ఆ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా పాటుపడడం జరుగుతుందన్నారు, ఈ మహాసభకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మల్లాది విష్ణు హాజరవుతారన్నారు, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగి ఆఫ్కాస్ ఏర్పాటు చేసినప్పటికీ కనీస వేతనానికి నోచుకోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు సమస్యల సాధన కోసం ఔట్సోర్సింగ్ ఉద్యోగులంతా నడుం బిగించాలన్నారు ఈ మహాసభకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులంతా హాజరైతమఐక్యతనుచాటాలన్నారు ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ వైస్ చైర్మన్ పురుషోత్తం ఆర్టీసీ ఎంప్లాయిస్ కార్మిక పరిషత్ నాయకులు ఖాజా పీర్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కడప జిల్లా చైర్మన్ తులసినాథ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ కార్యదర్శి దివాకర్ బాబు జిల్లా ప్రధానకార్యదర్శివెంకటేష్జిల్లా కో చైర్మన్ వరపుత్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## అరచేతిని అడ్డుపెట్టుకొని సూర్య కాంతిని..అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును బంధించడం ఎవరి తరం కాదు

- ధర్మం రొమ్ము విరుచుకుంటే అధర్మం పారిపోవాల్సిందే.. ఇది సత్యం - రాబోయేది చంద్రన్న రాజ్యం సైకోలకిక వనవాసమే..
- చంద్రన్నకు బెయిల్ రావడంతో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి, ఎన్టీఆర్ కు పాలాభిషేకం - రెడ్యం కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** అరచేతిని అడ్డుపెట్టుకొని సూర్యకాంతిని, అక్రమ కేసులు పెట్టి తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ను జైల్లో బంధించడం ఎవరి అబ్బ తరం కాదని, ధర్మం రొమ్ము విరుచుకుంటే ఆధర్మం పారిపోవాల్సిందేనని మరొకసారి రుజువైందని, ఇది జగమెరిగిన సత్యమని తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యంవెంకటసుబ్బారెడ్డి, తెదేపా జిల్లా మాజీ మహిళా ఉపాధ్యక్షురాలు రెడ్యం లక్ష్మీ ప్రసన్న, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్యం అరుణా దేవి, బి. మఠం మండలం తెదేపా సీనియర్ నేత ముడమాల పోలిరెడ్డి లు స్పష్టం చేశారు. తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కార్తీక మొదటి శుభ సోమవారం బెయిల్ రావడంతో రెడ్యం సోదరులు హర్షాన్ని వ్యక్తపరుస్తూ.. ఖాజీపేట మండలం రెడ్య%శీ% స్వగ్రామం దుంపలగట్టు లో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని తెదేపా జెండాలు చేతబట్టి, ఎన్టీఆర్ కటౌట్ కు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచి, పెద్ద ఎత్తున టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఎన్టీఆర్ అమర్ రహే నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలని చేసిన నినాదాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ రాబోయేది నారా చంద్రన్న రాజ్యం అని, సైకోలకు ఇక వనవాసమేనని ఆయన వ్యాఖ్యానించారు.సాక్షాలు, ఆధారాలు లేకుండా చంద్రబాబును జైలుకు పంపి తెదేపా అధికారంలోకి రాకుండా అడ్డుకుంటామనేది పగటికలేనని, సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత వాస్తవమో చంద్రబాబు ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం అంతే సాధ్యమని రెడ్యం జయ జయ ద్వానా ల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాక్ట్‌కు వ్యతిరేకంగా న్యాయవాదుల ర్యాలీ



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023 ని అమలులోకి తెస్తూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 512 గెజిట్ నోటిఫికేషన్ ద్వారా కొనుగోలుదారులు భూమి హక్కులపై భరోసా ఇచ్చేలా చట్టాన్ని రూపొందించారు. రిజిస్ట్రేషన్ స్థిరాస్తిని యజమాని తప్ప వేరే ఎవరు విక్రయించే అవకాశం లేకుండా పూర్తి స్థిరాస్తుల శాశ్వత రిజిస్ట్రేషన్, వివాద రిజిస్టర్ తో పాటు కొనుగోలు రిజిస్టర్ రూపొందించేలా గ్రామంలోని రెవెన్యూ రికార్డులను సవరించే గజిట్ ను రూపొందించారు. అయితే దీనివల్ల ఎవరు కోర్టుకు వెళ్లే అవకాశం ఉండదని, ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్న రెవెన్యూ ట్రిబ్యునల్ లో తేల్చుకోవడం తప్ప కోర్టుకు వెళ్లడానికి అవకాశం రాదు. కావున రాష్ట్రస్థాయి ట్రిబ్యునల్ తీర్పులు పై ప్రొద్దుటూరులోని న్యాయవాదులు సోమవారం ఉదయం కోర్టు ఆవరణ నుండి పట్టణంలోని పుట్టపర్తి సర్కిల్ వరకు ర్యాలీగా నిరసన చేపట్టారు. ఈ యాక్ట్ రూపొందించడం వల్ల వివాదాస్పద భూములపై ప్రజలు కోర్టు మెట్లు ఎక్కే అవకాశం లేకుండా రెవెన్యూ అధికారుల, రాజకీయ నాయకుల చుట్టూ ప్రదర్శన చేయవలసి వస్తుందని అన్నారు. యాక్టర్ రూపొందించే నేపథ్యంలో ఎమ్మార్వో, ఆర్డిఓ, ట్రిబ్యునల్ లను ఆశ్రయిస్తే తిరిగి అది పాతకాలపు చట్టంలా మారుతుందని. ఇటువంటి నల్ల చట్టాన్ని వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకించి ప్రొద్దుటూరులో ఈ యాక్ట్ పై మొట్టమొదటిసారి న్యాయవాదులు అందరూ ఉద్యమిస్తున్నామని ప్రభుత్వం ఈ యాక్ట్ ను వెంటనే వెనక్కి తీసుకునే వరకు తమ ఉద్యమం ఆగదని,రాష్ట్రవ్యాప్తబార్ అసోసియేషన్లు అన్నీ ఉద్యమాలకు పిలుపునివ్వాలని న్యాయవాదులుకోరారు.అనంతరం మానవహారంగా నిలబడి తమ నిరసనను తెలియజేశారు.ప్రొద్దుటూరుబార్అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ టిడిపి కార్యాలయం వద్ద బద్వేల్ నియోజకవర్గ ం టిడిపి ఇన్ఛార్జ్ బొజ్జ రోషన్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో హైకోర్టు కోర్టు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడం వల్ల పోరుమామిళ్లలో భారీ స్థాయిలో బాణసంచా కాల్చి తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు భైరవ ప్రసాద్ మండల తెలుగు యువత అధ్యక్షులు సీతా బాలాజీ సుబ్బారావు గురు ప్రసాద్ సోమిరెడ్డి బొజ్జ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## నగరంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్...

**కడప మేజర్న్యూస్ :** స్వాతంత్ర ఉద్యమంలో భారతదేశం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ విగ్రహం కడప నగరంలో ఏర్పాటు చేయాలని ఆర్ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు, సోమవారం రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ కడప నగరంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని స్వాతంత్ర ఉద్యమాల్లో భారతదేశం కోసం చిన్నతనంలోనేప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అన్నారు కడప నగరంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తే ప్రజలు. యువత. విద్యార్థులు ఉద్యమకారులు ఎంతో సంతోషిస్తారని ఆయన అన్నారు. భగత్ సింగ్ జయంతికి వర్ధంతికి దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ను ప్రజలందరూ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి దేశభక్తి చాటు చెప్పే విధంగా ఉంటుందన్నారు. కడప నగర మున్సిపల్ కార్పొరేషన్ కచ్చితంగా నగరంలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి. ఆర్ ఎస్ యు నగర అధ్యక్షుడు హరి. నాయకుల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు..



